RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



24 ఏప్రిల్ 2025 గురువారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:277

## ఎయిర్‌పోర్ట్‌లో మోదీ ఎమర్జెన్సీ మీటింగ్- అమిత్‌షాకు రాహుల్ ఫోన్ కాల్



దిల్లీ, ఏప్రిల్ 23 జమ్ముకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో పర్యటకులపై భీకర ఉగ్రదాడి నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అత్యవసర సమావేశం నిర్వహించారు. తన సౌదీ అరేబియా పర్యటనను మధ్యలో విరమించుకున్న ఆయన బుధవారం ఉదయం దిల్లీ చేరుకున్నారు. అనంతరం ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా సమావేశమయ్యారు..

అ సమావేశంలో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీతో భేటీ అయ్యి ఘటన గురించి చర్చించారు మోదీ. మంగళవారం జరిగిన దాడి తీరును వారు ప్రధాని మోదీకి వివరించారు. అయితే బుధవారం ఉదయం 11 గంటలకు ప్రధాని అధ్యక్షతన భద్రతపై కేబినెట్ కమిటీ సమావేశం కానుంది.అమిత్?షాకు రాహుల్ ఫోన్?,మరోవైపు, ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. ఆ విషయంపై తాను కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడానని తెలిపారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలని, కష్ట సమయంలో మనం వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

ఉగ్రదాడి నేపథ్యంలో జమ్ముకశ్మీర్?లో పలు రాజకీయ పార్టీలు, వివిధ సంస్థలు బుధవారం బంద్‌కు పిలుపునిచ్చాయి. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడారు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యటకులను చుట్టుముట్టి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోగా పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం అడవుల్లోకి పారిపోయిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపుచర్యలు చేపట్టాయి.

అయితే వేసవిలో అధిక సంఖ్యలో పర్యటకులు బైసరన్?కు వస్తూ ఉంటారు. ఇక్కడి ఆహ్లాదకరమైన పచ్చిక బయళ్లు, దట్టమైన వృక్ష సంపదమైమరపింపజేస్తాయనడంలో అతిశయోక్తి ఎంతమాత్రం లేదు. పహల్గాం నుంచి సముద్ర మట్టానికి 3వేలకుపైగా అడుగుల ఎత్తులో ఉన్న టులియన్ సరస్సుకు వెళ్లేవారు బైసరన్ పచ్చిక బయళ్ల మీదుగా వెళ్లాల్సిందే. టులియన్ సరస్సును ట్రెక్కర్ల స్వర్గధామంగా అభివర్ణిస్తూ ఉంటారు. బైసరన్ పచ్చిక బయళ్ల చుట్టూ దట్టమైన పైన్ అడవులు విస్తరించి ఉన్నాయి. అలాంటి ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు ఘాతుకానికి పాల్పడ్డారు

## కోహెడ మండలంలో సన్న బియ్యం లబ్ధిదారు తలారి చంద్రయ్య నివాసంలో భోజనం చేసిన

## మంత్రి పొన్నం ప్రభాకర్



**సిద్దిపేట జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** కోహెడ మండల కేంద్రంలో సన్న బియ్యం లబ్ధిదారు తలారి చంద్రయ్య నివాసంలో భోజనం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ,జిల్లా కలెక్టర్ మను చౌదరి,ఇతర అధికారులు

సన్న బియ్యం పథకం ప్రారంభించిన తరువాత తమ కుటుంబానికి ఎంతో లబ్ది జరుగుతుందని తెలిపిన తలారి చంద్రయ్య కుటుంబ సభ్యులు..

వారికి ఎన్ని కిలోల సన్న బియ్యం వస్తున్నాయి గతంలో ఉన్నప్పుడు ఇప్పుడున్న పరిస్థితుల పై ఆరా తీసిన మంత్రి పొన్నం ప్రభాకర్

మంత్రి పొన్నం ప్రభాకర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి పౌరుడు సన్న బియ్యం తినాలని ఉగాది పండుగ నుండి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది

కోహెడ మండలంలోని తలారి చంద్రయ్య మల్లవ్వ ఇంట్లో జిల్లా కలెక్టర్, నేను ,మండల పార్టీ నాయకులు అందరం కలిసి వారింట్లో భోజనం చేశాం

మల్లవ్వ మంచి భోజనం పెట్టింది.. వారిది రేకుల గుడిసె..

వారికి ఇందిరమ్మ ఇళ్లు కావాలని అడిగారు..

వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం

ఒకవైపు సన్న బియ్యం మరోవైపు ఇందిరమ్మ ఇల్లు ,కొత్త రేషన్ కార్డులు ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, గురుకులాల్లో నాణ్యమైన భోజనం అందించడానికి మెస్ చార్జీలు ,కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం , ఉద్యోగ నియామకాలు చేశాం, సన్న వడ్లకి 500 బోనస్,ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలు చేపట్టింది

తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేయాలనీ చాలా కార్యక్రమాలు కొనసాగిస్తుంది

సన్న బియ్యం కార్యక్రమం చారిత్రాత్మక నిర్ణయం దేశంలో తెలంగాణలో మాత్రమే ఈ కార్యక్రమం జరుగుతుంది

దీనిని కూడా రాద్ధాంతం చేసే ప్రయత్నం వద్దు

దీనిని కూడా మిగతా రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకునేలా కేంద్రంలో ప్రాతినిధ్యం వహిస్తున్న వారు చెప్తే సంతోషిస్తాం

ఎవరు హక్కుదారులు ఎవరు వాటదారులు అనే సందర్భం కాదు

సన్న బియ్యం తింటున్న ప్రజలకు ఇంకా ఏవిధంగా మేలు చేయాలనే ఆలోచిస్తున్నాం..

## రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం





**రంగారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:**జపాన్ దేశ పర్యటన ముగించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి కి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, సలహాదారులు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర ప్రతినిధులు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం ఈ నెల 16 నుంచి ఏడు రోజుల పాటు జపాన్ దేశంలో పర్యటించింది. ఈ పర్యటనలో రాష్ట్రానికి 12,062 కోట్ల రూపాయల పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. పలు రంగాల్లో సహకారం, సాంకేతిక భాగస్వామ్యం కోసం చర్చలు జరిపింది.

## రేవంత్ రెడ్డి ఇంకా పది ఏండ్లు సీఎం గా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు

## నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి



**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:**రేవంత్ రెడ్డి ఇంకా పది ఏండ్లు సీఎం గా ఉండాలని ప్రజలు కోరుకుంటుంటే...కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు బిఆరెస్ నాయకులు గ్లోబల్ ప్రచారం చేస్తున్నారు

రాజాతోత్సవ సభలో ఎవరిని పార్టీ అధ్యక్షుడు ని చేస్తారో చెప్పాలి

ఎస్సిని అధ్యక్షుడు గా చేస్తారా? ఎస్టీని అధ్యక్షుడు గా చేస్తారా చెప్పాలి

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ,బీజేపీ కూటమి గా ఏర్పడి పోటీ చేస్తాయి

మేము చేసిన అభివృద్ధి మీద ,రాబోయే 4ఏండ్ల లో చేయబోయే అభివృద్ధి పై స్వేత పత్రం విడుదల చేసాం...

బీఆర్ఎస్ పది సంవత్సరాలలో చేసిన అభివృద్ధి పై సిల్వర్ జూబ్లీ సభలో స్వేత పత్రం విడుదల చేయండి

కేసీఆర్ మోడీ ప్రభుత్వం పేద ప్రజలకు వ్యతిరేకం

వంద రోజుల పనికి బడ్జెట్ ని తగ్గించి పేద ప్రజల కడుపు కొట్టింది...మోడీ ప్రభుత్వం

యూపీఏ ప్రభుత్వం హాయంలో తెచ్చిన పనికి ఆహార పథకాన్ని ఎత్తి వేయలేక బడ్జెట్ తగ్గించారు

బడ్జెట్ పెంచి పని రోజులు పెంచాలని ప్రధాని మోడిని కాంగ్రెస్ ఎంపీలము కలిసి వినతి పత్రం ఇస్తాం

ప్రధాని మోడి ని బీజేపీ ఎంపీలు కూడా ఒప్పించాలి

అహ్మదాబాద్ లో సబర్మతి నదిని ప్రక్షాళన చేశారు కానీ మురికి కూపం తో చని పోతున్న ప్రజలకోసం మూసిని ప్రక్షాళన చెయ్యొద్దా?

మూసి పై కూడా ప్రధానిని కలిసి వినతి పత్రం ఇస్తాంకిషన్ రెడ్డి, బండి సంజయ్ లు కూడా మోడీ తో మాట్లాడాలి తెలంగాణ లో ఐపీఎస్ ఆపిసర్లు తక్కువ ఉన్నారు

సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఫైల్ మోడీ దగ్గర ఉంది.. ఎందుకు క్లియర్ చేయట్లేదు

మేము తెలంగాణ లో అధికారంలోకి వస్తాం అని బీజేపీ నేతలు అంటున్నారు

మీరు మూసి ప్రక్షాళన చేశారనా? మెట్రో కి నిధులు తెచ్చారనా?

పక్క రాష్ట్రలకు బడ్జెట్ కేటాయిస్తున్నారు

తెలంగాణ కు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ఎందుకు బడ్జెట్ తేవట్లేదు

వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఎనిమిది సీట్లు కూడా గెలవదు

## ప్రశాతంగా ముగిసిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోలింగ్:

## రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి,78.57 శాతం పోలింగ్





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధ్** ఏప్రిల్ 23: హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి బుధవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి తెలిపారు. ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించగా, మధ్యాహ్నం 2 గంటల వరకే 78.57 శాతం ఓట్లు పోల్ అయ్యాయని తెలిపారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాల్లో మొత్తం ఓటర్లు 112 మందిలో 88మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 112 ఓటర్లలో ఎక్స్ అఫిషియో మెంబర్ 31 కాగా, అందులో 22 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 81 మంది కార్పొరేటర్ల లో 66 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు 37.51 శాతం పోలింగ్ నమోదు కాగా, మధ్యాహ్నం 12 గంటల వరకు 77.68 శాతం, మధ్యాహ్నం 2 గంటల వరకు 78.57 శాతం పోలింగ్ నమోదు అయ్యింది సాయంత్రం 4 గంటల వరకు 78.57 శాతం నమోదు అయ్యింది.ఎన్నికల పరిశీలకులు సురేంద్ర మోహన్ రిటర్నింగ్ అధికారితో కలిసి పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను రిసెప్షన్ సెంటర్ కు బందోబస్తుతో తీసుకువచ్చిన పిదప పరిశీలన చేసిన తర్వాత స్ట్రాంగ్ రూం లో భద్రపరిచారు. స్ట్రాంగ్ రూం వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు. ఈ నెల 25న ఉదయం 8గంటలకు ఓట్ల లెక్కింపు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని పన్వర్ హాల్ లో నిర్వహించడం జరుగుతుంది.

ప్రజాబలం

24 ఏప్రిల్ 2025 గురువారం

## దండకారణ్యంలో ఆగని హత్యాకాండ

'హింస ద్వారా హింసను ఎప్పటికీ ఆపలేరు. ప్రేమ ద్వారా మాత్రమే హింసను జయించగలం. ఇది శాశ్వతమైన సత్యం' అని బుద్ధుడు అన్నారు. 'ప్రజలే అసలైన హీరోలు, అయితే వారిని అణచివేస్తే తిరుగుబాటు తప్పదు' అని మావో అన్నారు. ఇద్దరి మాటలూ అహింస, ప్రేమ, శాంతి మార్గమే మానవ మనుగడకు అనుసరణీయమని చెబుతున్నాయి. ఆది వాసీల జల్, జంగల్, జమీన్, ఇజ్జత్‌ల కోసం మావోయిస్టులు చేస్తున్న పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా అత్యంత దారుణంగా అణచివేస్తోంది. 'ఆపరేషన్ కగార్' పేరుతో అది సాగిస్తున్న సైనిక చర్యతో దండకారణ్యం అగ్నిగుండంలా రగులుతోంది. ఎన్‌కౌంటర్లు, వాయుసేన దాడులతో ఈ ప్రాంతాన్ని మరింత రక్తసిక్తం చేస్తోంది. చత్తీస్‌గఢ్‌తో మొదలై మహారాష్ట్ర, ఒడిశా, జార?ండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు విస్తరించిన ఈ దుర్మార్గపు యుద్ధం అమాయక ఆదివాసీల జీవితాలను బలిగొంటోంది. సొంత ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి ప్రభుత్వం ఏం సాధిస్తుంది? ఇది కేవలం దూకుడు, ఆత్మరక్షణ శక్తుల మధ్య పోరాటం కాదు. ఇది భారత ప్రభుత్వం తన కార్పొరేట్ అనుకూల విధానాలను రుద్దడానికి సాగిస్తున్న ఏకపక్ష యుద్ధం. ఈ హింసాత్మక వాతావరణంలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి శాంతి చర్చలే ఏకైక మార్గమని మావోయిస్టులు చేస్తున్న ప్రకటన వారి చిత్తశుద్ధికి నిదర్శనం. సాయుధ పోరాటం కంటే ఇతర శాంతియుత మార్గాల్లోనూ ప్రజల ప్రయోజనాలను సాధించవచ్చని వారు విశ్వసిస్తున్నారు.బుద్ధుడు, మావో ఆలోచనా విధానాలను పాటిస్తున్నారు. ఒకవైపు శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటిస్తున్నా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం చర్చలకు ముందుగానే మావోయిస్టులు లొంగిపోవాలనే షరతు విధించడం అత్యంత హాస్యాస్పదమైన విషయం. ప్రభుత్వం ముందుగా చర్చలకు వచ్చి మిగిలిన అంశాలను తేల్చాక కదా లొంగిపోవాలనే డిమాండ్ పెట్టేది. ఈ పోరాటంలో భారత ప్రభుత్వం సామాన్య ప్రజలను నేరుగా లక్ష్యంగా చేసుకుంటోందని మావోయిస్టులు అంటున్నారు. పైకి ఇది మావోయిస్టులకు వ్యతిరేకంగా జరుగుతున్నట్టు చిత్రీకరిస్తున్నా 'ఆపరేషన్ కగార్' కారణంగా చనిపోతున్న వారిలో దాదాపు ముప్పావు వంతు మావోయిస్టులు కాని, నిరాయుధులైన పౌరులేనని వారు వాదిస్తున్నారు. మధ్య భారతదేశంలో సహజ వనరులను కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టేందుకే భారత ప్రభుత్వం ఈ యుద్ధాన్ని ప్రారంభించిందని శాంతి చర్చల కమిటీ కూడా తీవ్రంగా ఆరోపిస్తోంది. ఆ ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తున్న ఆదివాసీలను తుడిచిపెట్టి, భారతదేశాన్ని ఆదివాసీ– ముక్త దేశంగా మార్చడమే ప్రభుత్వ అసలు లక్ష్యమని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది బలగాలు, వందలాది సైనిక శిబిరాల మధ్య నలిగిపోతున్న ఆదివాసీల జీవితాలు క్షణక్షణం ప్రమాదంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ నేపథ్యంలో మావోయిస్టు పార్టీ తమ దండకారణ్య కమిటీ చేసిన ప్రతిపాదనలను చత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి పంపింది. చత్తీస్‌గఢ్‌తో పాటు మహారాష్ట్ర, ఒడిశా, జార?ండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు కూడా వెంటనే శాంతి చర్చలకు రావాలని మావోయిస్టులు విజ్ఞప్తి చేస్తున్నారు. 'అణచివేతకు గురైన ప్రజలు, అణగారిన వర్గాలు, అణచివేతకు గురైన జాతీయతలకు వ్యతిరేకంగా 'కగార్' యుద్ధం జరుగుతోంది' అని మావోయిస్టులు కుండబద్దలు కొట్టినట్టు స్పష్టం చేస్తున్నారు. ఇది కేవలం మావోయిస్టులకు, ప్రభుత్వానికి మధ్య జరుగుతున్న సాధారణ వివాదం కాదు. జనవరి 2024 నుంచి 'ఆపరేషన్ కగార్' పేరుతో కొనసాగుతున్న ఈ మారణహోమంలో ఇప్పటివరకు 400 మందికి పైగా అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ మానవ విధ్వంసానికి వ్యతిరేకంగా దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగానూ గళాలు వినిపిస్తున్నాయి. ఐక్యరాజ్యసమితిలో సైతం భారతదేశంలో ఆదివాసీల హక్కుల ఉల్లంఘన తీవ్రంగా చర్చకు వచ్చింది. ఈ దారుణమైన యుద్ధంలో భారత ప్రభుత్వం కేవలం తన సైనిక బలగాలనే కాకుండా ఆదివాసీ యువతను సైతం నియమించి, వారిచేత ఇతర ఆదివాసీలను చంపిస్తోంది. బలవంతంగా లొంగిపోయిన నక్సలైట్లను కూడా ప్రభుత్వ అణచివేత వ్యూహంలో భాగంగా ఉపయోగించే ప్రమాదం ఉంది. ఇది ఆ ప్రాంతంలో అంతర్యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తోంది. గత ఏడాది ప్రధాని నరేంద్ర మోడీ ఆస్ట్రియా పర్యటన సందర్భంగా వియన్నాలో జరిగిన కమ్యూనిటీ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ బుద్ధుడిని ఇచ్చిందని, యుద్ధాన్ని కాదని ప్రపంచానికి గర్వంగా చెప్పగలమని అన్నారు. అంతేకాదు భారతదేశం ఎప్పుడూ శాంతి గురించి మాట్లాడుతుందన్నారు. మరి ఆయన ప్రభుత్వం దేశంలో చేస్తున్నదేమిటని ప్రపంచ దేశాలు ప్రశ్నిస్తున్నాయి. సొంత ప్రజలను సొంత ప్రజలపైనే ఉసిగొల్పుతున్న ప్రభుత్వ దుర్మార్గపు చర్య ఇది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ఏర్పడిన శాంతి చర్చల కమిటీ తక్షణమే కాల్పుల విరమణ పాటించి శాంతి చర్చలకు రావాలని ప్రభుత్వానికి, మావోయిస్టులకు విజ్ఞప్తి చేసింది. ఇప్పుడు మరోసారి హైదరాబాద్‌లో ఏర్పడిన శాంతి చర్చల కమిటీ చేసిన ప్రతిపాదనకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సానుకూలంగా స్పందించింది. ప్రజల ప్రయోజనాలను కేవలం సాయుధపోరాటం ద్వారానే కాకుండా ఇతర శాంతియుత మార్గాల్లోనూ సాధించవచ్చని వారు స్పష్టం చేశారు. తీవ్రమైన పోరాటంలో చిక్కుకున్నా మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధంగా ఉండడం వారి రాజకీయ పరిణతిని, ప్రజలపట్ల వారికున్న నిబద్ధతను తెలుపుతోంది. కేవలం ఆదివాసీల గురించే కాకుండా ఆదివాసీయేతర ప్రజల ప్రయోజనాల గురించి కూడా వారు ఆలోచిస్తున్నారు. శాంతి చర్చలకు అనుకూలమైన వాతావరణం ఏర్పడితే, పాలకుల అభివృద్ధి నమూనా తెచ్చిన మారణహోమం, రాజ్యాంగ పాలనలో నెలకొన్న సామాజిక, సాంస్కృతిక ఆందోళనల గురించి కూడా చర్చించడానికి వారు సిద్ధంగా ఉన్నారు. మతపరమైన మైనారిటీలపై జరుగుతున్న వివక్ష, ఆదివాసీ, ఆదివాసీయేతర ప్రజల సాంస్కృతిక సంప్రదాయాల రక్షణ గురించి వారు గళం విప్పుతున్నారు. పౌరుల ప్రాణాలకు అత్యంత విలువనిస్తూ, మావోయిస్టులు శాంతి చర్చలకు సుముఖత వ్యక్తంచేయడం వారి మానవత్వాన్ని చాటుతోంది. ఆరు రాష్ట్రాల్లో భీకర యుద్ధం కొనసాగుతున్నా, పౌర సమాజం హృదయపూర్వక పిలుపునకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ వెంటనే స్పందించడం గమనార్హం. చర్చలతో తమకు లాభం చేకూరుతుందా లేదా అనే స్వార్థపూరిత ఆలోచనను పక్కనబెట్టి, శాంతి ప్రతిపాదన వచ్చినప్పుడల్లా మావోయిస్టులు సానుకూలంగా స్పందించడం వారి చిత్తశుద్ధిని, ప్రజల పట్ల వారికున్న బాధ్యతను తెలుపుతోంది.





**సంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:**టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కూతురు ఎంగేజ్మెంట్ ఫంక్షన్లో సీఎం రేవంత్‌రెడ్డి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రి దామోదర రాజానరసింహాఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్, సి డబ్ల్యూ సి సభ్యులు వంశిచంద్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్

## ఉగ్రవాద దాడికి నిరసనగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:భారతీయ జనతా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు బుధవారం నాడు సంగారెడ్డి పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ మరియు జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో నిన్న కాశ్మీర్ లోని పహల్గాం లో జరిగిన ఉగ్రవాద దాడికి నిరసనగా ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు ద్వారకా రవి మాట్లాడుతూ ఈ దాడి పిరికిపందల దాడిగా అభివర్ణించారు మరియు ఈ దాడిలో పాల్గొన్న వారందరినీ ఎన్కౌంటర్ చేసి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా భారత ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పట్టణ శాఖ ద్వారా తెలియజేయడం జరిగింది.మరియు డాక్టర్ రాజు గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఈ చర్యకు ప్రతిదీకార చర్య తప్పకుండా ఉంటుందని మరియు ఈ దాడిలో మరణించిన గాయపడిన వారికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు మరియు దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కసిని వాసు మాట్లాడుతూ ఈ దాడి వల్ల భారతీయుల మనోగతాలు దెబ్బతినవని ఈట్లా జవాబు పత్తర్ సేవ్ ఉంటుందని తెలియజేయడం జరిగింది బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ యాదవ్ మాట్లాడుతూ ఈ దాడిని తీవ్రంగా ఖండించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మాజీ కౌన్సిలర్లు మందుల నాగరాజు నాయకోటి రమేష్ పట్టణ కార్యదర్శిలు ద్వారక శివ అజయ్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తులసి ప్రకాష్ రెడ్డి పట్టణ సీనియర్ నాయకులు యశ్వంత్ మురళీధర్ రెడ్డి పవన్ రవిశంకర్ గురునాథ్ మల్లేశం ఎల్లన్న గోవింద్ బాబా చారి శ్రీకాంత్ సాయి రెడ్డి అభి శివ మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## కెసిఆర్ బహిరంగ సభ ద్వారా కాంగ్రెస్,బీజేపీ లకు నిద్రపట్టదు.

## రజతోత్సవ సభలో పాల్గొనడం మన అదృష్టం :సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంగారెడ్డి పట్టణ బిఅర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సమావేశం నిర్వహించారు,ఈనెల 27వ తేదీన వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పార్టీ ముఖ్య నేతలకు దిశానిర్దేశం చేశారు,సభకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు,సభ సమయాన్ని వివరించి ఎప్పుడు బయలుదేరాలి అన్న సమయాన్ని వివరించారు,సభలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమ కార్యాచరణ దిశానిర్దేశం చేస్తారని తెలిపారు,కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకం మొదలైంది,సోషల్ మీడియాలో ప్రభుత్వంపై ప్రజలు దుమ్మెతి పోస్తున్నారు,మళ్ళీ కెసిఆర్ పాలన కావాలి కోరుకుంటున్నారు,కెసిఆర్ భాహిరంగ సభ ద్వారా దేశ రాజకీయాల్లో చర్చ జరుగుతుండడంతో కాంగ్రెస్, బీజేపీ లకు నిద్ర పట్టట్లేదు అని అన్నారు,ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మాజీ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, సీనియర్ నాయకులు హక్కీమ్,వేణు గోపాల్ స్వామి,సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు కార్యదర్శి నర్సింలు,నాగరాజ్ గౌడ్,మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విదార్థులకు కలెక్టర్ అభినందన



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ –23(ప్రజాబలం ప్రతినిధి)**ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ చూపిన పలువురు విద్యార్థులనుకలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందించారు. ఇంటర్మీడియట్ ఫలితాలు మంగళవారం విడుదలకాగా, వేములవాడ లోని మైనార్టీ సంక్షేమ గురుకుల విద్యాలయానికి చెందిన ఎంఎల్ టి మొదటి సంవత్సరంలో హేమంత్ 500కి గాను 496 సాధించి రాష్ట్ర మొదటి ర్యాంక్ ఎల్ఎండిటీ మొదటి సంవత్సరంలో ఆదిల్ షరీఫ్ కి 500కి 483 సాధించి రాష్ట్ర రెండవ ర్యాంకులు సాధించారు. రెండవ సంవత్సరం ఎల్ఎండిటీ లో ఎండి షారుక్ 1000కి 969, ఎంఎల్ టి లో పి. సంజయ్ 1000 కి 962 తో రాష్ట్ర ర్యాంకులు సాధించారు. వీటితో పాటు రెండవ సంవత్సరం లో 31 కి గాను 16 మంది విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతితో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాను బుధవారం కలువగా, వారిని అభినందించారు. వారు తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులను రాష్ట్ర ర్యాంకర్లు గా తీర్చిదిద్దిన గురుకులం అని టిజిఎంఆర్ఎస్ జెసి ప్రిన్సిపాల్ పి. లక్ష్మినారాయణ, లెక్చరర్లు, సహోపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు.

# గ్రామీణ వికాసమే దేశాభివృద్ధి

పురాతన వేదకాలం నుంచే గ్రామ సభల పేరుతో అభివృద్ధి పథకాల రచనలు చేయడం ప్రారంభమైంది. ఈ స్థానిక స్వయం పాలన విధానమే నేడు చట్టరూపం పంచాయతీరాజ్ వ్యవస్థగా రూపాంతరం చెందింది. రాజ్యాంగ 73వ సవరణ చట్టం, 1992 ద్వారా 24 ఏప్రిల్ 1993 నుంచి అమలులోకి వచ్చిన పంచాయతీరాజ్ వ్యవస్థ నేడు స్థానికుల స్వయం పాలనకు రాచబాటలు వేసింది. ఈ విధంగా స్థానిక సంస్థల బలోపేతమే లక్ష్యంగా ఏర్పడిన పంచాయతీరాజ్ వ్యవస్థ అమలు తేదీని ఆధారంగా చేసుకొని ప్రతి ఏట 24 ఏప్రిల్ రోజున దేశవ్యాప్తంగా "జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం" లేదా "నేషనల్ పంచాయతీరాజ్ డే"ను పాటించుట ఆనవాయితీగా వస్తోంది. భారత రాజ్యాంగ సవరణ రూపంలో అమలులోకి వచ్చిన పంచాయతీరాజ్ వ్యవస్థల ద్వారా గ్రామీణాభివృద్ధి, అట్టడుగు వర్గాల సంక్షేమం, సమన్యాయం, మహిళా వికాసం, మహిళా సాధికారత, పారదర్శకత, జవాబుదారీతనం, స్థానిక సంస్థల బలోపేతం, గ్రామీణ పౌర సమాజ సాధికారత లాంటి ప్రయోజనాలు కల్పించడం జరుగుతున్నది. పరిపాలన వికేంద్రీకరణ, ఈ-పరిపాలన వినియోగం, స్థానికుల్లో ఉత్పత్తి సామర్థ్యం పెంచడం, ఆర్థిక చేయూతను ఇవ్వడం లాంటి బాధ్యతలు పంచాయతీరాజ్ వ్యవస్థకు అప్పగించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం వేదికగా స్థానికులకు అవగాహన కల్పించడం, చర్చలు జరపడం, ఉత్తమమైన పథకాలు లేదా విజయవంతమైన ప్రయోగాలకు అవార్డులు ఇవ్వడం లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఇదే వేదికగా స్థానికులు తమ పరిపాలనను తాము చేసుకోవడం, గ్రామీణాభివృద్ధికి బాటలు వేయడం, గ్రామీణ మహిళల్ని శక్తినంతులుగా మార్చడం, పరిపాలనలో అంతర్జాల వినియోగం పెంచడం లాంటి అంశాలను వివరించడం జరుగుతున్నది. నేటి పంచాయతీరాజ్ వ్యవస్థలో మూడంచెల పాలనా వ్యవస్థలను రాజ్యాంగం కల్పించింది. గ్రామ స్థాయి గ్రామ పంచాయతీ స్వయంపాలన, బ్లాక్ స్థాయిలో పంచాయతీ సమితి, జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ వ్యవస్థలుగా పంచాయతీరాజ్‌ను విభజించడం జరిగింది. మన రాజ్యాంగమే పంచాయతీరాజ్ వ్యవస్థను "స్వయంపాలన వ్యవస్థలు"గా నామకరణం చేయడం ముదావహం. నేడు దేశవ్యాప్తంగా 2.63 లక్షల పంచాయతీలు, 31.47 లక్షల ఎన్నికైన అభ్యర్థులు, అందులో 14.54 లక్షల మహిళా అభ్యర్థులు ఉండడం విశేషం. స్థానిక సంస్థలు స్వయంపాలనకు ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. తమ అవసరాలకు అనుగుణంగా తామే నిర్ణయాలు తీసుకుంటూ గ్రామీణాభివృద్ధి దిశగా వడి వడిగా అడుగులు వేస్తున్న నేటి పంచాయతీరాజ్ వ్యవస్థలు మరింత మెరుగైన సేవలను అందించేందుకు ముందుకు రావాలని సామాన్యులు కోరుకుంటున్నారు. ఈ స్థానిక సంస్థలు బలపడితే పట్టణాలకు వలసలు తగ్గడం, వాతావరణం ప్రతికూల మార్పులను కట్టడి చేయడం, సమ్మిళిత గ్రామీణ సమగ్రాభివృద్ధికి బాటలు పడడం జరుగుతుందని, అలా జరిగితేనే అసలైన లక్ష్యాలు నెరవేరుతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# దార్శనికుడు శేఖర్ బాబు

పందిళ్ళ శేఖర్‌బాబు (ఆగష్టు 15, 1961 – ఏప్రిల్ 24, 2015) రంగస్థల (పౌరాణిక) నటుడు, దర్శకుడు, నిర్వాహకుడు. ఆయన 1961, ఆగష్టు 15 వ తేదీన వరంగల్ జిల్లా, ధర్మసాగర్లో రాజయ్యశాస్త్రి, సుచేత దంపతులకు జన్మించారు. బాల్యమంతా ధర్మసాగరంలోనే గడించింది. హనుమకొండలో ఇంటర్మీడియట్ చదివారు. అనంతరం దేవాదాయ ధర్మదాయ శాఖలో ఉద్యోగిగా చేరడం, కార్యనిర్వహణాధికారిగా ఉన్నతస్థానం సాధించడం అన్ని వరంగల్‌లోనే జరిగాయి. అంతటితో ఆగకుండా కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ చదివి, ఆ తరువాత ఎల్.ఎల్.బి. చేశారు. పందిళ్ళ శేఖర్‌బాబు తన 12వ ఏట 1973లో ఆత్మహత్య సాంఘిక నాటికలో సన్యాసి రాజు పాత్రతో రంగ ప్రవేశం చేసారు. తొలి ప్రయత్నంలోనే బహుమతుల (ద్వితీయ ఉత్తమ నాటిక, ఉత్తమ నటుడు) ను అందుకున్నారు. నాటక ప్రవేశం సాంఘిక నాటిక ద్వారా జరిగినా ఈయనకు పేరు తెచ్చినవి మాత్రం పౌరాణికాలు. 1997వ సంవత్సరం మార్చి 1న ఈయన పౌరాణిక నాటక రంగంలోకి అడుగు పెట్టారు. సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో, శ్రీకృష్ణ పాత్రలో ప్రేక్షకులను అలరించారు. రవీంద్రభారతి, తెలుగు విశ్వ విద్యాలయం, సుందరయ్య విజ్ఞాన కేంద్రం (హైద్రాబాద్), మహతి (తిరుపతి), హనుమంతరాయ గ్రంథాలయం, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల కళావేదిక (విజయవాడ), శ్రీ వేంకటేశ్వర విజ్ఞానకేంద్రం (గుంటూరు) మొదలైన ప్రముఖ వేదికలపై, ఇతర ప్రాంతాల్లో దాదాపు 500 నాటక ప్రదర్శనల్లో నటించారు. శ్రీకృష్ణ రాయబారంలో శ్రీకృష్ణుడిగా, అర్జునుడిగా, దుర్యోధనుడిగా, శ్రీకృష్ణ తులాభారంలో శ్రీకృష్ణుడిగా, నారదుడిగా, శ్రీరామాంజనేయ యుద్ధంలో శ్రీరాముడిగా, హరిశ్చంద్రలో హరిశ్చంద్రుడిగా, గయోపాఖ్యానంలో శ్రీకృష్ణుడిగా, అర్జునుడిగా, అక్రూరుడిగా, నారదుడిగా,లవకుశలో రాముడిగా,యయాతిలో యయాతిగా,చింతామణిలో బిల్వ మంగళుడిగా, భవానీ శంకరుడిగా,బభ్రువాహనలో అర్జునుడిగా, అన్నమయ్యగా నటించారు. 1998లో తెలుగు పద్యాన్ని బ్రతికించండి- పద్యనాటక మనుగడకు సహకరించండి అనే నినాదంతో 'తెలంగాణా డ్రమెటిక్ అసోసియేషన్'ను స్థాపించారు. ఈ సంస్థ, ఒకవైపు ప్రసిద్ధమైన నాటకాలను ప్రదర్శిస్తూ, మరోకవైపు ఎంతో సమర్ధవంతంగా నాటక పోటీలను నిర్వహిస్తూ వచ్చింది. రాష్ట్రంలోని ఎన్నో పట్టణాలలో ఎన్నో ప్రదర్శనల్ని దిగ్విజయంగా ప్రదర్శించి, ప్రేక్షకుల్ని పరవశింప జేసింది తెలంగాణా డ్రమెటిక్ అసోసియేషన్. 2007లో 'శ్రీకృష్ణరాయబారం' నాటకానికి ఉత్తమ నటుడు, ఉత్తమ పద్యపఠనం విభాగాలలో రెండు గరుడ అవార్డులు (స్వీయ దర్శకత్వం), 2011లో 'యయాతి' నాటకానికి ద్వితీయ ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ నటుడు, ఉత్తమ పాత్రోచిత నటుడు విభాగాలలో మూడు గరుడ అవార్డులు (స్వీయ దర్శకత్వం), 2012లో యయాతి' నాటకానికి ఉత్తమ నటుడు, ఉత్తమ సంగీతం విభాగాలలో రెండు గరుడ అవార్డులు, 'బభ్రువాహన' పద్య నాటికకు తృతీయ ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ నటి, ఉత్తమ పాత్రోచితనటి విభాగాలలో మూడు గరుడ అవార్డులు లభించడంలో ఆయన కృషి ఎంతో ఉంది. నటులకు ప్రోత్సాహాన్నిచ్చి, వివిధ పరిషత్తులతోపాటు, ప్రముఖ వేదికలపై నాటకాల నిర్వాహణ, దర్శకత్వ బాధ్యతల నిర్వాహణ గావించారు. 2008 నుండి 'వరంగల్ జిల్లా రంగస్థల కళాకారుల ఐక్యవేదిక' అధ్యక్షునిగా, ప్రతి యేటా క్రమంతప్పకుండా నాటిక పోటీలను నిర్వహించారు. 'రంగస్థల కళాకారుల క్రెడిట్ సొసైటీ'ని నిర్వహిస్తూ, తద్వారా వచ్చే లాభాలు, వడ్డీల నుండి 50 శాతం 'ఐక్యవేదిక'కు కేటాయించి, సంస్థకు ఆర్థికంగా పరిపుష్టం గావించారు.

న్యాయ నిర్ణేతగా ఆయన నిర్ణయం నిష్పాక్షికమైనది. రాగద్వేషాలకు తావీయకుండా, ప్రతిభకు పట్టంకట్టడంలో ఆయనది అందెవేసిన చేయి. అందుకే రాష్ట్రంలోని ఎన్నో పరిషత్తులు నాటక పోటీలకు గుణనిర్ణేతగా ఆయయను ఆహ్వానించి గౌరవిస్తున్నాయి. 2008లో రాజమండ్రి లో జరిగిన నంది నాటకోత్సవాలకు పౌరాణిక నాటక విభాగంలో ప్రాథమిక న్యాయ నిర్ణేతగా 2009, 2011 సంవత్సరంలో అభినయ పరిషత్ వారు నిర్వహించే హనుమ అవార్డుల పోటీల పౌరాణిక నాటక విభాగంలో న్యాయ నిర్ణేతగా, 2012లో రవీంద్రభారతిలో జరిగిన పి.ఎం.కె.ఎం. సాంఘిక నాటకపోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. శేఖర్ బాబు నిర్విరామ కృషికి, దీక్షాదక్షతలను గుర్తించిన అనేక సంస్థలు ఆయనకు నటశేఖర, పౌరాణిక నట సార్వభౌమ, పౌరాణిక విద్వన్మణి, మెగా సిటిజన్, శ్రీపాద నాటక కళాపరిషత్ వారి పురస్కారం, పద్యనాటక కళాధురీణ వంటి బిరుదులనిచ్చి సత్కారం చేశాయి. 2000 సంవత్సరం ఫిబ్రవరి 5వ తేదీ నుండి 11వ తేదీవరకు 7రోజుల పాటు వరుసగా ఒకే వేదికపై శ్రీకృష్ణ రాయబారం, లవకుశ, సత్య హరిశ్చంద్ర, శ్రీకృష్ణ తులాభారం, చింతామణి, గయో పాఖ్యానం, శ్రీరామాంజనేయ యుద్ధం నాటకాలను 'పద్య నాటక సప్తాహం' పేరిట, ఏడు రోజులు వరుసగా ప్రదర్శించి, ప్రధాన పాత్రలను ధరించారు. 2011లో మరలా 'పద్యనాటక సప్తకం ' నిర్వహించి స్వీయ దర్శకత్వంలో 7 నాటకాలను, వారానికొకటి చొప్పున ప్రదర్శించి, ప్రధాన పాత్రలు ధరించి, నిర్వాహణ వ్యయం 3 లక్షలు భరించారు. 2012లో తొలి తెలుగు సినీ రచయిత, 'పరబ్రహ్మ పరమేశ్వర' ప్రార్థనా గీత రచయిత చందాల కేశవదాసు 136వ జయంతి ఉత్సవం తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియం (హైద్రాబాద్) లో నిర్వహించారు. 2010లో అజో-విభో ఫౌండేషన్ వారు వరంగల్ లో నిర్వహించిన, 'సాహితీమూర్తి పురస్కారం' డా. నల్లాన్ చక్రవర్తుల రఘునాథ చార్యులకు ప్రదానం చేసిన కార్యక్రమాన్ని కలిసి నిర్వహించారు. అనారోగ్య కారణాల వల్ల హైదరాబాద్ లో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఏప్రిల్ 24, 2015 న మరణించారు.

# సినిమా పుస్తకంలో అరుదైన సంతకం ఏడిద

ఏడిద నాగేశ్వరరావు (ఏప్రిల్ 24, 1934 – అక్టోబరు 4, 2015) ప్రముఖ తెలుగు సినిమా నిర్మాతలలో ఒకరు. సమున్నత ఆశయాలతో అరుదైన చిత్ర నిర్మాణాలను చేసి తెలుగు చిత్ర సీమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించి, ప్రత్యేక గుర్తింపు పొందారు. సినీ పుస్తకంలో ఒక చెరగని సంతకంగా మిగిలి పోయారు.ఆయన నిర్మించిన సినిమాలు తక్కువే... అయితేనేం అన్నీ ఆణి ముత్యాలే. చిరకాలం ప్రజల హృదయాలలో నిలిచి పోయేవే. ఆయన నిర్మించిన చిత్రాలన్నీ జాతీయ స్థాయిలో పురస్కారాలు అందుకోవడం విశేషం. సుమారు 30 సినిమాల్లో నటించారు. వంద చిత్రాలకి పైగా డబ్బింగ్? చెప్పారు.పాఠశాల జీవితంలో ముఖానికి రంగు పులుముకుని, అమ్మాయి వేషంలో నట జీవితం ప్రారంభించి, తర్వాతి కాలంలో సినీరంగం లోకి అడుగుపెట్టి, నటుడిగా, డబ్బింగ్ కళాకారుడిగా, నిర్మాతగా ఎదిగిన క్రమం ఆయన అసమాన కృషికి నిదర్శనంగా నిలుస్తోంది. అయన తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి కార్యదర్శిగా సేవలందించారు. నంది పురస్కారాల కమిటీ అధ్యక్షుడిగా, జాతీయ పురస్కారాల కమిటీలో సభ్యుడిగా పని చేశారు. పూర్ణోదయ మూవీ క్రియేషన్స్ అనే సంస్థ ద్వారా కొన్ని గొప్ప ఆశయాలతో, ప్రేక్షకుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయే తెలుగు సినిమాలను నిర్మించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర, భారత ప్రభుత్వాల నుండి ఎన్నో అవార్డులను గెలుచుకున్నారు. ఏడిద నాగేశ్వరరావు తూర్పు గోదావరి జిల్లా, కొత్తపేటలో సత్తిరాజు నాయుడు, పాపలక్ష్మి దంపతులకు 1934, ఏప్రిల్ 24 న జన్మించారు. కాకినాడ మెటలారిన్ హైస్కూల్‌లో ఫిఫ్త్ ఫారమ్ చదువుతుండగా స్కూల్ వార్షికోత్సవంలో లోభి నాటకంలో తొలిసారిగా ఏడిద అమ్మాయి వేషం వేశారు. దానికి సిల్వర్ మెడల్‌ను కూడా అందుకున్నారు. ఆ నటనకు రజత పతకం సాధించిన ఉత్సాహంతో 'విశ్వభారతి, 'పరివర్తన', 'ఓటు నీకే'వంటి నాటకాల్లో నటించి మరిన్ని బహుమతులు పొందారు. ఆ తర్వాత విజయ నగరంలో ఇంటర్‌మీడియట్ చదువుతుండగా 'కవిరాజు మెమోరియల్ క్లబ్'లో కొన్ని నాటకాలు వేశారు. పిఠాపురం రాజాస్ కాలేజీలో బి.ఎ. ఎకనామిక్స్‌లో చేరిన నాగేశ్వర రావుకు అక్కడే దర్శకనిర్మాత వి.బి.రాజేంద్రప్రసాద్ పరిచయ మయ్యారు. వి.బి.రాజేంద్ర ప్రసాద్, నటులు హరనాథ్, మాడా, కె.కె.శర్మ, వడ్డాది సూర్యనారాయణ మూర్తిలతో కలిసి కళాప్రపూర్ణ రాఘవ కళాసమితి నాటక సంస్థను ప్రారంభించి ఇన్‌స్పెక్టర్ జనరల్ వంటి పలు నాటకాలు ప్రదర్శించి నటించారు. 26 ఏళ్ళ వయసులో నాగేశ్వరరావు 'కప్పలు' నాటకంలో వృద్ధ పాత్ర పోషించి మెప్పించి నందుకు గానూ ఆయనకు పరిషత్ పోటీలలో బెస్ట్ యాక్టర్ అవార్డు వచ్చింది. తన స్నేహితుడు, నిర్మాత వి.బి.రాజేందప్రసాద్? నుంచి 'అన్నపూర్ణ'లో నటించాలని పిలుపు రావడంతో మద్రాస్? వెళ్లారు. కాని, ఆ వేషం దక్కలేదు. డబ్బింగ్? కళాకారుడిగా ప్రయత్నాలు ప్రారంభించారు. 'పార్వతీ కళ్యాణం' లోని శివుడి పాత్రకి డబ్బింగ్? చెప్పి తొలి సంపాదనగా రూ.500 పొందారు. ఆ తర్వాత నటుడిగా కూడా అవకాశాలు సొంతం చేసుకొన్నారు. నిర్మాత కాక ముందు ఆయన నటుడిగా సినీ ప్రస్థానాన్ని ఆరంభించారు. రణభేరి, నేరము శిక్ష, బంగారు బాబు, మానవుడు దానవుడు, చిన్ననాటి స్నేహితులు తదితర చిత్రాల్లో నటించారు.

1962 నుంచి 1974 మధ్య కాలంలో సుమారు 30 సినిమాల్లో నటించారు. వంద చిత్రాలకి పైగా డబ్బింగ్? చెప్పారు. ఆ తర్వాత కాకినాడకి చెందిన భాస్కరరెడ్డి, రామకృష్ణారెడ్డి, లచ్చిరెడ్డి, వీర్రాజులతో కలిసి 'వెంకటేశ్వర కల్యాణం'అనే చిత్రాన్ని తెలుగులోకి అనువదించారు. ఆ సినిమాకి లాభాలు రావడంతో ఆ నలుగురూ కలిసి గీతాకృష్ణ కంబైన్స్ అనే సంస్థను ప్రారంభించి నిర్మాణ సారథ్య బాధ్యతలను ఏడిద నాగేశ్వరరావుకే అప్పగించారు. 'నేరము శిక్ష'లో నటించడంతో ఆ చిత్ర దర్శకుడు కె. విశ్వనాథ్తో పరిచయం ఏర్పడింది. ఆయనతో సిరి సిరి మువ్వ సినిమాను నిర్మించారు. అది విజయం సాధించింది. తర్వాత తన బంధువులతో కలిసి పూర్ణోదయ మూవీ క్రియేషన్స్ స్థాపించారు. తొలి ప్రయత్నంగా కొమ్మినేని శేషగిరిరావు దర్శకత్వంలో తాయారమ్మ బంగారయ్యను నిర్మించారు. అందులో చిరంజీవి ప్రతినాయక ఛాయలున్న ఓ చిన్న పాత్రని పోషించారు. ఆ సినిమా విజయం సాధించడంతో పాటు తమిళం, హిందీ భాషల్లోనూ రీమేక్? అయ్యింది.

నిర్మాణ సారథిగా ఒక విజయాన్ని, నిర్మాతగా మరో విజయాన్ని సొంతం చేసుకోవడంతో ఆత్మవిశ్వాసం పెరిగింది. మూడో సినిమా కోసం మళ్లీ కె.విశ్వనాథ్?ని సంప్రదించి శంకరాభరణం నిర్మించారు. ఇక ఆ చిత్రం తర్వాత వెనుదిరిగి చూసుకొనే అవకాశం రాలేదు. సీతాకోక చిలుక, స్వాతిముత్యం, సితార చిత్రాలకి వివిధ విభాగాల్లో జాతీయ పురస్కారాలు లభించాయి. 'స్వాతిముత్యం' తెలుగు నుంచి ఆస్కార్? నామినేషన్లకు ఎంపికైంది. చాలా సినిమాలకు వివిధ విభాగాల్లో నంది పురస్కారాలు వరించాయి. చివరిగా 'ఆపద్బాంధవుడు'చిత్రాన్ని నిర్మించారు ఏడిద నాగేశ్వరరావు. 2013, ఏప్రిల్ 11 న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఉగాది పురస్కారం అందుకున్నారు. కళా సాగర్ వారు దశాబ్దపు ఉత్తమ నిర్మాత గా అవార్డునిచ్చి సత్కరించారు. సంగం అకాడమీ లైఫ్‌టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డ్, సంతోషం- లైఫ్ టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డు నిచ్చి గౌరవించాయి. ఏడిద నిర్మించిన 9 సినిమాల్లో అత్యధిక చిత్రాలు కె.విశ్వనాథ్ దర్శకత్వంలో తెరకెక్కడం విశేషం. పలు చిత్రాలు రష్యన్ భాషలో విడుదలయ్యాయి. సింగిల్ షెడ్యూల్లో 52 రోజుల్లో రూ.11 లక్షల వ్యయంతో 'శంకరాభరణం'ను నిర్మించారు ఏడిద. జాతీయ స్థాయిలో వ్యూయర్ షిప్‌ను తెచ్చుకున్న సినిమా. ఈ సినిమాను మలయాళం లోకి డబ్ చేశారు. అయితే పాటలను మాత్రం తెలుగులోనే ఉంచారు.

ఎర్నాకులం లోని కవితా థియేటర్లో రెండేళ్ళు ఆడింది. అమెరికాలోనూ విడుదల చేశారు. 20 మంది యూనిట్ సభ్యులు అమెరికాలో 45రోజుల పాటు శంకరాభరణం నైట్స్‌ను నిర్వహించారు. తెలుగు సినిమాకు అమెరికాలో అంతగా బ్రహ్మరథం పట్టడం అదే ప్రథమం. జాతీయ స్థాయిలో స్వర్ణకమలం కూడా సాధించింది. ఈస్ట్ ఫ్రాన్స్‌లో సంగీత ప్రధాన చిత్రాలు మాత్రమే పాల్గొనే బెసన్‌కాన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ సినిమాకు బెస్ట్ ఫిల్మ్ అవార్డు లభించింది. ఈ సినిమాను ఆంధ్రపద్రేశ్ నాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, తమిళనాడు సీఎం ఎంజీ రామచంద్రన్, శివాజీ గణేషన్, కేరళ నాటి సీఎం తదితరులు వీక్షించి ప్రశంసల వర్షం కురిపించారు. కమర్షియల్ సినిమా హవా నడుస్తోన సమయంలో ఈ సినిమా అప్పట్లో పెద్ద సంచలనం సృష్టించింది. తర్వత దేశ, విదేశాల్లో ఎన్నో అవార్డులను కొల్లగొట్టింది. ఆ తర్వాత భారతిరాజా దర్శకత్వంలో 'సీతాకోక చిలుక'ను నిర్మించారు. అది జాతీయ స్థాయిలో 'ఉత్తమ ప్రాంతీయ చిత్రం'గా రజత పతకాన్ని, రాష్ట్ర స్థాయిలో బంగారు నందిని అందుకుంది. అలీకి ఈ సినిమాకు ఉత్తమ బాలనటుడు అవార్డు లభించింది.

ఆ తర్వాత ఆయన తెరకెక్కించిన సినిమా 'సాగర సంగమం'. బెంగుళూరులో 575రోజుల అరుదైన రికార్డును సొంతం చేసుకున్న సినిమా అది. నేటివిటీ మార్పులతో తెలుగు, తమిళ్, మలయాళంలో ఒకేసారి విడుదలైన సినిమా ఇది. తమిళంలో 'సలంగై ఒళి' పేరుతోనూ మలయాళంలో 'సాగర సంగమం' అనే పేరుతోనే విడుదలైందీ సినిమా. ఇండియన్ పనోరమకు ఎంపికైంది. ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం కు ఉత్తమ గాయకుని గా జాతీయ అవార్డు వచ్చింది. ఆపద్బాంధవుడు (1992), స్వర కల్పన (1989), స్వయం కృషి (1987), సిరి వెన్నెల (1986), స్వాతి ముత్యం (1985), సాగర సంగమం (1983), సితార (1983), సీతాకోక చిలుక (1981), తాయారమ్మ బంగారయ్య (1979), శంకరాభరణం (1979), సిరిసిరి మువ్వ (1978), తదితర చిత్రాలను ఆయన నిర్మించారు. అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదు లోని స్టార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2015 అక్టోబరు 4న, ఆదివారం మూశారు.

# చైనా టూ అమెరికా..వయా కొరియా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23, (న్యూస్ పల్స్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రపంచ దేశాలపై ప్రతీకార సుంకాలు విధించారు. ఏప్రిల్ 2న రష్యా, ఉత్తర కొరియా మినహా మిగతా దేశాలపై ఈ టారిఫ్‌లు అమలులోకి వస్తాయని ప్రకటించారు. తర్వాత వారానికే టారిఫ్‌ల అమలు మూడు నెలలు వాయిదా వేశారు. అయితే అమెరికా సుంకాలకు ప్రతీకారంగా చైనా కూడా సుంకాలు విధించడం.. అమెరికా బెదిరింపులకు భయపడకపోవడంతో చైనాపై భారీగా సుంకాలు విధించారు. ప్రస్తుతం చైనా దిగుమతులపై 245 శాతం సుంకాలు అమలు చేస్తోంది. దీంతో చైనా సుంకాల భారం తప్పించుకునేందుకు కొత్త దారులు వెతుకుతోంది.అమెరికా చైనాపై 245 శాతం ప్రతీకార సుంకాలు విధించింది. ప్రపంచ వ్యాప్తంగా సుంకాల అమలు మూడు నెలలు వాయిదా వేసినా.. చైనాపై మాత్రం అమలు చేస్తోంది. దీంతో చైనా టారిఫ్‌ల భారం తప్పించుకునేందుకు అడ్డదారులు వెతుకుతోంది. ఇటీవల దక్షిణ కొరియాపై అమెరికా 25% టారిఫ్‌లు విధించింది. అయితే ఈ టారిఫ్‌లు ప్రస్తుతం అమలు ఆవడం లేదు. దీంతో చైనా తన ఉత్పత్తులను 'మేడ్ ఇన్ కొరియా' అని లేబుల్ చేసి, అమెరికా మార్కెట్‌లోకి చొప్పించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ చర్య ద్వారా చైనా ఉత్పత్తులు తక్కువ టారిఫ్‌లతో అమెరికాలోకి ప్రవేశించే అవకాశం ఉంది, ఇది దక్షిణ కొరియా ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపవచ్చు.దక్షిణ కొరియా కస్టమ్స్ అధికారులు ఈ సమస్యను గుర్తించి, అమెరికా అధికారులతో సంయుక్త దర్యాప్తును ప్రారంభించారు. ఈ దర్యాప్తు ద్వారా చైనా ఉత్పత్తులపై తప్పుడు లేబులింగ్‌ను అడ్డుకోవడం, అలాగే అంతర్జాతీయ వాణిజ్య నిబంధనల ఉల్లంఘనను నిరోధించడం లక్ష్యంగా ఉంది. ఈ సమస్య వల్ల దక్షిణ కొరియా ఉత్పత్తుల పరిశ్రమలకు ఆర్థిక నష్టం, అలాగే అమెరికాతో వాణిజ్య సంబంధాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది.చైనా ఈ విధమైన వ్యూహాలను అవలంబించడం వల్ల అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలకు భంగం కలుగుతుంది. ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనల ప్రకారం, ఉత్పత్తి యొక్క మూలం స్పష్టంగా తెలియజేయాలి. చైనా ఈ నిబంధనలను ఉల్లంఘిస్తూ, తప్పుడు లేబులింగ్‌తో అమెరికా మార్కెట్‌ను ఆకర్షించే ప్రయత్నం చేస్తోంది. ఇది దక్షిణ కొరియాతో పాటు ఇతర దేశాల వాణిజ్య సంబంధాలపై కూడా ప్రభావం చూపవచ్చుదక్షిణ కొరియా మరియు అమెరికా ఈ సమస్యను నిశితంగా పరిశీలిస్తున్నాయి. చైనా ఉత్పత్తులపై కఠిన తనిఖీలు, అలాగే అంతర్జాతీయ సమాజంతో కలిసి చైనాపై ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉంది. ఈ సంఘటన వాణిజ్య యుద్ధాలను మరింత తీవ్రతరం చేసే అవకాశం ఉంది, దీని పర్యవసానాలు ఆసియా మరియు పశ్చిమ దేశాల ఆర్థిక వ్యవస్థలపై పడవచ్చు. ఈ సమస్య అంతర్జాతీయ వాణిజ్యంలో నీతి, నిజాయితీల ప్రాముఖ్యతను మరోసారి గుర్తు చేస్తోంది.

# కేశినేని బ్రదర్స్ మధ్య వార్

విజయవాడ, ఏప్రిల్ 23, బెజవాడ రాజకీయాలు మళ్లీ హీటెక్కాయి. కేశినేని నాని, కేశినేని చిన్నిల మధ్య మళ్లీ ట్వీట్ల యుద్ధం మొదలయింది. విశాఖపట్నంలో ఉర్సా క్లస్టర్ కంపెనీకి భూములను కేటాయించడంపై కేశినేని అభ్యంతరం తెలిపారు. ఈ మేరకు చంద్రబాబు నాయుడును ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశారు. ఉర్సా క్లస్టర్ కంపెనీకి ఒక విశ్వసనీయత లేదని, 2025లో స్థాపించిన సంస్థ కావడంతో దానికి అతి తక్కువ ధరకు భూములను కేటాయించడంపై కేశినేని నాని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని తెలిపారు. ఈ సంస్థకు ఇచ్చిన భూముల కేటాయింపులను రద్దు చేయాలని కూడా కేశినేని నాని కోరారు. దీనిపై అనేక విమర్శలు కూడా వెల్లువెత్తుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు... విశాఖపట్నంలో అతి తక్కువ ధరకు ఉర్సా క్లస్టర్ కంపెనీకి అరవై ఎకరాలు కేటాయించడం ఇప్పటికే విమర్శలకు తావిచ్చింది. ఊరూ పేరులేని సంస్థకు అంత విలువైన భూములను ఎలా అప్పగిస్తారని జాతీయ మీడియాలో సయితం కథనాలు ప్రసారమయ్యాయి. 2025లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత స్థాపించిన పరిశ్రమకు అంత పెద్ద సంఖ్యలో భూముల ఎలా కేటాయిస్తారన్న ప్రశ్నలు బాగా వినపడుతున్నాయి. ఈ నేపథ్యంలో నిన్న చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా కేశినేని నాని ఆయనకు బర్త్ డే విషెస్ చెప్పారు. 2024లో తనకు సీటు దక్కకపోవడంతో కేశినేని నాని టీడీపీని వీడి వైసీపీలో చేరారు. వైసీపీ నుంచి పోటీ చేసినా విజయవాడ పార్లమెంటు ప్రజలు మూడో సారి ఆదరించలేదు దీంతో మళ్లీ కేశినేని నాని చంద్రబాబుకు దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారన్న ప్రచారం జరగుతుంది. ఈ నేపథ్యలోనే ఆయన బర్త్ డే కి నిన్న ట్వీట్ చేసి నేడు మరో ట్వీట్ తో ఆయన సోదరుడు ప్రస్తుత ఎంపీ కేశినేని చిన్ని పితూరీలు చెప్పేందుకు సిద్ధమయ్యారన్న ఆరోపణలు వినపడుతున్నాయి. కేశినేని నాని, కేశినేని చిన్నిలు అన్నదమ్ములయినప్పటికీ ఇద్దరి మధ్య ఆస్తుల వివాదాలతో పాటు రాజకీయ వైరుధ్యాలు ఉండటంతోనే ఈ ట్వీట్ వార్ స్టార్ట్ చేశారంటూ టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న ఆరోపించారు. ఉర్సా క్లస్టర్ సంస్థ కేశినేని చిన్నికి చెందిందని, దానికి అంత పెద్ద సంఖ్యలో భూములు కేటాయించడాన్ని కేశినాని నాని తప్పు పట్టడం ఇప్పుడు బెజవాడ పాలిటిక్స్ లో హీట్ ను రాజేసినట్లయింది. కేశినేని చిన్నికి సంబంధించిన సంస్థ కాబట్టే తక్కువ ధరకు అరవై ఎకరాల విలువైన భూములను కేటాయించారన్న అర్థం వచ్చే రీతిలో కేశినేని నాని ట్వీట్ చేయడం టీడీపీ నేతల ఆగ్రహానికి గురి చేసింది. అయితే దీనిపై బుద్ధా వెంకన్న మినహా ఎవరూ స్పందించకపోయినా కేశినేని నాని మరోసారి తన సోదరుడు చిన్నిని లక్ష్యంగా చేసుకుని ఈ ట్వీట్ చేశారంటూ పెద్దయెత్తున సోషల్ మీడియాలో టీడీపీ నేతలు ధ్వజమెత్తుతున్నారు. నారా లోకేశ్ పేరును కూడా కేశినేని చిన్ని మద్యం, ఇసుక వంటి కేసుల్లో బయటకు తెస్తున్నారని కూడా కేశినేని నాని ట్వీట్ చేయడం ఇప్పుడు తెలుగుదేశం పార్టీలోనే కాదు.. కూటమి పార్టీల్లోనూ చర్చనీయాంశమైంది. మరోసారి బ్రదర్స్ మధ్య వార్ మళ్లీ మొదలయినట్లేనని విశ్లేషకులు చెబుతున్నారు

# తియ్యని పండ్ల వెనుక చేదు నిజాలు.

విజయవాడ, ఏప్రిల్ 23, నూజివీడు.. మామిడి పండ్లకు కేరాఫ్ అడ్రస్. నూజివీడు ప్రాంతంలో దాదాపు 40 వేల ఎకరాల్లో మామిడి పంటను సాగు చేస్తున్నారు. ఇక్కడ కాయలు కోయకముందే వ్యాపారులు రైతులతో ఒప్పందం చేసుకొని తోటలను కొనుగోలు చేస్తారు. ఆ పంట వరకు డబ్బులు చెల్లించి.. కోత మొదలు పెడతారు. దీంతో రైతులకు పండ్లతో సంబంధం ఉండదు. కేవలం పండించడమే వారి బాధ్యత.ఇదంతా ఎలా ఉన్నా.. అసలు సమస్య అక్కడే మొదలవుతోంది. వ్యాపారులకు విక్రయించని రైతులు.. పండ్ల పండాక కోసి.. మార్కెట్లకు తరలిస్తారు. కానీ.. వ్యాపారులు కొనుగోలు చేసిన తోటల్లో.. పండ్లు పూర్తిగా పండకముందే.. కోస్తున్నారు. వాటికి రసాయనాలు పూసి.. తొందరగా పక్వానికి వచ్చేలా చేస్తున్నారు. ఇలా చేయడంతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. వాటిని ఇతర పట్టణాలు, నగరాలకు తరలించి విక్రయిస్తున్నారు.రసాయనాలతో పక్వానికి తెచ్చిన పండ్లను తింటే ఆరోగ్య సమస్యలు బారినపడే ప్రమాదముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి పండ్లను తీసుకోవడం ద్వారా.. క్యాన్సర్, అల్సర్, లివర్, కిడ్నీ, జీర్ణ సంబంధిత వ్యాధులు, కాళ్లు, చేతులు తిమ్మిర్లు, నరాల బలహీనతలకు గురయ్యే ప్రమాదం ఉంది. కాల్షియం కార్బైడ్ ద్వారా వెలువడే ఎసిటిలిన్ వాయువు.. నాడీ వ్యవస్థ మీద ప్రభావం చూపి తలనొప్పి, దీర్ఘకాలిక మత్తు, శక్తిని కోల్పోయే ప్రమాదముంది. చిన్నారుల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి శ్వాస సంబంధిత ఇబ్బందులు తలెత్తుతాయి.2011 ఆహార భద్రత, ప్రమాణాల నిబంధనలు ప్రకారం.. ప్రభుత్వం కార్బైడ్, ఎసిటిలిన్ రసాయనాలను నిషేధించింది. సహజంగా పండించే ఇథిలిన్‌ను మాత్రమే కొంత వరకు వినియోగించేందుకు అనుమతిచ్చింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. సుమారు 20 కిలోల పండ్లకు 5 గ్రాముల ఇథిలిన్‌ను వినియోగించాల్సి ఉంటుంది. మేలిమి పండులా కనిపించేందుకు వ్యాపారులు కార్బైడ్‌ను వినియోగిస్తున్నారు. ఆమోదించిన ఇథిలిన్‌తో పోలిస్తే కార్బైడ్, ఇతర రసాయనాలు మార్కెట్‌లో చౌకగా లభిస్తుండటంతో వీటిని వ్యాపారులు ఇష్టానుసారంగా వాడుతున్నారు.'కృత్రిమంగా పండించిన పండ్లను తిన్న వారికి వాంతులు, విరేచనాలు, దాహం ఎక్కువగా కావటం, కడుపులో తిప్పటం వంటి సమస్యలు వస్తాయి. మామిడి పండ్లను తినే ముందు ఉప్పు నీటిలో కడగాలి. కృత్రిమంగా పండించిన పండ్లను సాధ్యమైనంత వరకు తినకపోవడం మంచిది' అని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# జగన్ యూ.. టర్న్ తప్పదా...



ఒంగోలు, ఏప్రిల్ 23, మూడు రాజధానుల నుంచి మద్యం వరకు.. వలంటీర్ వ్యవస్థ నుంచి సచివాలయాల వరకు.. వైసీపీ అధినేత జగన్ చేసిన ప్రయోగాలు వికటించిన విషయం తెలిసిందే. ఇవే.. ఆయనను నిలువునా ముంచాయన్నది మేధావుల నుంచి విశ్లేషకుల వరకు చెబుతున్న మాట. తాను పట్టిన కుందేలుకు మూడు కాళ్లే అన్నట్టుగా ఆయన అప్పట్లో వ్యవహరించారన్న విమర్శలు తెలిసిందే. ఏరాష్ట్రంలోనూ లేని విధంగా మూడురాజధానులు తెచ్చారు. దీనిపైకేంద్రం కూడా విస్మయం వ్యక్తం చేసింది.ఇక, వలంటీర్ వ్యవస్థను తెచ్చామని చెప్పినా.. వారిని పొడిగించని ఫలితంగా ఇప్పుడు వారికి దిక్కు మొక్కు లేకుండా పోయింది. పైగా ఎన్నికల సమయంలో కీలక నాయకుల కంటే కూడా.. వారే ఎక్కువై పోయారన్నట్టుగా జగన్ వ్యవహరించారు. ఫలితంగా కార్యకర్తలు పోయి..వైసీపీని వలంటీర్లు నడిపించే పరిస్థితి వచ్చింది. ఇదో పెద్ద మైనస్‌గామారి.. ఎక్కడికక్కడ ఓటు బ్యాంకు చీలిపోయింది. ఫలితంగా వైసీపీ నాశనమైంది.ఇక, మరో రెండు కీలక విషయాలు.. మద్య నిషేధం.. చీప్ బ్రాండ్స్‌ను ఎక్కువ ధరలకు విక్రయించడం.. ఈ రెండు కూడా.. వికటించాయి. మద్యనిషేధం పేరుతో మంచి చేశామని జగన్ చెబుతున్నా.. ప్రజలకు అవగాహన కల్పించడంలో విఫలమయ్యారు. ఇక, సచివాలయాలను నిర్మించి.. మంచి చేసినా.. దానివల్ల కూడా ప్రయోజనం రాబట్టుకోలేక పోయారు. సో.. మొత్తంగా జగన్ అనుసరించిన విధానాలు వివాదానికి దారితీశాయి. చివరకు ఆ పార్టీకి మైనస్ పై మైనస్ అయ్యాయి.ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల నాటికి.. జగన్ తన విధానాలను మార్చుకోక తప్పదన్న వాదన బలంగా వినిపిస్తోంది. "ఏం చేస్తారో.. ఏమో.. మా విధానాలు మారాల్సి ఉంది. ఏదీ ఒక్కటీ కూడా వర్కవుట్ కాలేదు. మా నాయకుడు ఆదిశగా అడుగులు వేస్తారని అనుకుంటున్నాం. ఇంకా మూడు రాజధానులని మేం ఎలా చెబుతాం" అని సీనియర్ నాయకుడు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు వ్యాఖ్యలు పరిగణనలోకి తీసుకుంటే.. మార్పు తప్పదన్న సంకేతాలు వస్తున్నాయి. సో.. జగన్‌తన విధానాలను మార్చుకునే టైం త్వరలోనే ఉందని కూడా అంటున్నారు. మరి ఏంచేస్తారు..? కొత్త విధానాలు ఏంటి? అనేది వేచి చూడాలి.

# తెరపైకి బల్లం సుధీర్ పేరు

కడప, ఏప్రిల్ 23, వైసీపీ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల విలువైన మద్యం కుంభకోణంలో నాటి ప్రభుత్వ పెద్దల తరఫున అన్నీ తానై వ్యవహరించిన కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అలియాస్ రాజ్ కెసిరెడ్డి ఎట్టకేలకు అరెస్టయ్యారు.రాజ్ కెసిరెడ్డి రాజేష్‌రెడ్డి అనే మారు పేరు, నకిలీ గుర్తింపు పత్రాలతో గోవా నుంచి ఇండిగో విమానంలో హైదరాబాద్‌లో దిగారు. విమానాశ్రయంలో అప్పటికే మాటు వేసిన సిట్ అధికారులు పట్టుకున్నారు. అరెస్టు చేసినట్లు కుటుంబసభ్యులకు సమాచారమిచ్చారు. శంషాబాద్ నుంచి రాత్రి 11.10 గంటలకు ఆయన్ను విజయవాడ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఉన్న సిట్ కార్యాలయానికి తీసుకొచ్చారు కాగా రాజ్ కెసిరెడ్డి.సిట్ జారీ చేసిన నోటీసుల చట్టబద్ధతను సవాల్ చేస్తూ, ముందస్తు బెయిల్ కోరుతూ హైకోర్టు, సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వాటి విచారణలన్నీ పెండింగ్‌లో ఉన్నాయి. మరోవైపు ఆయనపై లుకౌట్ సర్క్యులర్ జారీ అయింది. మరోవైపు రాజ్ కెసిరెడ్డి విచారణకు ఏ మాత్రం సహకరించకపోవటంతో.. ఆయన కుటుంబసభ్యులు, బంధువులు, బినామీలు, మద్యం కుంభకోణం సొత్తును పెట్టుబడులుగా పెట్టిన సంస్థలు, వాటి డైరెక్టర్ల నివాసాలు, కార్యాలయాల్లో సిట్ అధికారులు ఇటీవల వరుసగా 3 రోజులపాటు సోదాలు నిర్వహించారు. కీలక పత్రాల్ని స్వాధీనం చేసుకున్నారు. ఆయన తండ్రి ఉపేంద్రరెడ్డికి నోటీసులిచ్చారు. ఇలా అన్ని వైపుల నుంచి అష్టదిగ్బంధం చేయడంతో తప్పించుకోవటం సాధ్యం కాదని గుర్తించిన రాజ్ కెసిరెడ్డి.. హైదరాబాద్ నుంచి చెన్నైకు చేరుకుని అక్కడి నుంచి విదేశాలకు వెళ్లిపోవాలని కుట్ర చేశారు. కానీ ఈ లోపు సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.కాగా కసిరెడ్డి విచారణ సందర్భంగా పలువురి పేర్లు బయటకు వచ్చినట్లు తెలుస్తుంది. నిన్న రాత్రి నుంచి కసిరెడ్డిని సిట్‌చీఫ్ రాజశేఖర్ బాబు విచారిస్తున్నారు. ఈవిచారణలో సిట్ చీఫ్‌తో పాటు ఏడుగురు అధికారుల బృందం ఉంది. అయితే వసూళ్ల నెట్‌వర్క్‌తో తనకు సంబంధం లేదని కసిరెడ్డి చెబుతున్నట్లు సమాచారం. గతంలో విజయసాయి, మిథున్ సిట్‌ఎదుట ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా విచారణ జరుగుతోంది. పలు ఆధారాలను చూపిస్తూ సిట్ బృందం ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో తెరపైకి బల్లం సుధీర్ అనే పేరు వచ్చింది. ఇతను కసిరెడ్డికి అత్యంత సన్నిహితుడిగా పేరుంది. లావాదేవీలన్నీ సుధీర్ ద్వారానే జరిపినట్లు తెలుస్తుంది. ఇంతకు సుధీర్ ఎవరు అనే కోణంలో అధికారులు కూపీ లాగే పనిలో ఉన్నారు. ఏపీ, తెలంగాణలో ఇసుక మాఫియాలోనూ ఇద్దరూ ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. కసిరెడ్డి, సుధీర్ కలిసి వందల కోట్ల రూపాయలు వెనుకేసుకొన్నట్లు సమాచారం. ఈ లిక్కర్ స్కాంలో కేసిరెడ్డి తర్వాత సుధీర్దే కీలకపాత్రఅని అంటున్నారు. సుధీర్ అరెస్ట్ అయితే మరిన్ని సంచలనలు బయటకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

# జోరుగా బెట్టింగ్...

విజయవాడ, ఏప్రిల్ 23, తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ భూతం ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేసింది. ఎంతోమంది యువత ఆయుష్షును అర్ధాంతరంగా ముగిసేలా చేసింది. ఇక ఏపీలోని చాలా బార్‌లలో రోజూ బెట్టింగ్ నడుస్తుంది. ప్రతీదగ్గర స్క్రీన్‌లు వేసి బెట్టింగ్‌లు జోరుగా నడిపిస్తున్నారు. దీంట్లో ప్రజా ప్రతినిధులకు కూడా వాటాలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే వాళ్లవే బార్లు, వాళ్లవే బెట్టింగులు అని తెలుస్తోంది. ఉదాహరణకు ఏలూరులో రైల్వే స్టేషన్ సమీపంలో ఓ బార్ ఉంది. ఓపెన్ ఎయిర్ స్క్రీన్ ఏర్పాటు చేసి.. జోరుగా బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్టు తెలుస్తోంది.దీనిపై ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన వారిపైనా కేసులు నమోదు చేసింది. ఫలితంగా ఆన్ లైన్ బెట్టింగ్ కాస్త తగ్గింది. కానీ.. ఇన్నాళ్లు బెట్టింగ్ దోపిడీకి పాల్పడ్డ ముఠాలు ఇప్పుడు కొత్త దారిని ఎంచుకున్నాయి.ప్రస్తుతం ఐపీఎల్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. ఈ సమయంలో ఆన్ లైన్ బెట్టింగ్‌పై గట్టి నిఘా ఉంది. దీంతో బుకీలు రూట్ మార్చి.. మళ్లీ పాత పద్ధతిని ఎంచుకున్నారు. ఆఫ్ లైన్ బెట్టింగ్ దందా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా ఏపీ-తెలంగాణ సరిహద్దు పట్టణాల్లో ఈ దందా జోరుగా సాగుతోంది. ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, అశ్వరావుపేట, మధిర, కొత్తగూడెం, బూర్గంపాడు, భద్రాచలం, వైరా ప్రాంతాల్లో గుట్టుగా బుకీలు దందా సాగిస్తున్నారు.ఇటు నల్గొండ జిల్లాలోని హుజూర్‌నగర్, నల్గొండ, సూర్యాపేట, కోదాడ ప్రాంతాల్లో ఆఫ్ లైన్ బెట్టింగ్ దందా జోరుగా సాగుతోందని తెలుస్తోంది. ఈ ప్రాంతాలకు అటు ఏపీ నుంచి ఇటు తెలంగాణ నుంచి బెట్టింగ్ రాయుళ్లు వస్తున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా బార్లు, చాయ్ కేఫ్‌లు, రెస్టారెంట్లు, లాడ్జీలు ఆఫ్ లైన్ బెట్టింగ్‌కు వేదికలయ్యాయి. చాలా రోజులుగా పోలీసులు ఈ ఆఫ్‌లైన్ బెట్టింగ్‌పై ఫోకస్ పెట్టడం లేదు. దీంతో బుకీలు రెచ్చిపోతున్నారు.ఆఫ్ లైన్ బెట్టింగ్ స్పాట్‌కు తక్కువ మంది వెళ్తున్నారు. అక్కడ ఉన్న బుకీలు, బ్రోకర్లు అమాయకులకు ఫోన్లు చేసి బెట్టింగ్ పెట్టేలా ప్రోత్సహిస్తున్నారు. దీంతో ఈ విష సంస్కృతి మారుమూల పల్లెలకూ పాకింది. నెలకు రూ.10 వేలు సంపాదించే వారు కూడా క్రికెట్ బెట్టింగ్‌కు బానిసలవుతున్నారు. బాల్ టు బాల్, ఓవర్ టు ఓవర్, వికెట్ టు వికెట్.. ఇలా రకరకాలుగా బెట్టింగ్ నడుస్తోంది. ఇప్పటికే ఎంతోమంది డబ్బులు పోగొట్టుకొని చెప్పలేని తిప్పలు పడుతున్నారు.ఆఫ్‌లైన్ బెట్టింగ్‌లో మోసపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అనధికారిక వ్యక్తులు లేదా సంస్థలు బెట్టింగ్ నిర్వహిస్తే, మీ డబ్బును కోల్పోయే ప్రమాదం ఉంది. గెలిచినప్పటికీ, వారు చెల్లించకపోవచ్చు. ఆఫ్‌లైన్‌లో ఎంత మొత్తం బెట్ వేస్తున్నారో ట్రాక్ చేయడం కష్టం. ఇది ఎక్కువ నష్టపోయేలా చేస్తుంది. బెట్టింగ్ వ్యసనంగా మారితే.. అది వ్యక్తిగత, కుటుంబ జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఆఫ్‌లైన్‌లో ఈ వ్యసనం మరింత వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉంది.

# అనంత వైసీపీలో వర్గపోరు

అనంతపురం, ఏప్రిల్ 23,అనంతపురం ఉమ్మడి జిల్లాలో పెనుగొండ తెలుగుదేశం పార్టీకి అత్యంత పట్టున్న నియోజకవర్గం. అలాంటి చోట 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చిన సమయం లోనే పెనుకొండ లో కూడా మొట్టమొదటి సారి వైసిపి బోణీ కొట్టింది. దీంతో సరాసరి పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయనకీ సైతం జగన్ రెడ్డి మంత్రి పదవి కూడా కట్టబెట్టారు. ఇక్కడి వరకు అంతా సవ్యంగానే జరిగింది. తాను ఒకటి తలిస్తే దైవం మరొకటి తలచిందన్న చందంగా జగన్ రెడ్డి చేసిన ప్రయోగం బెడిసికొట్టింది. అనంతరం 2024 ఎన్నికల్లో శంకర్ నారాయణ కాదని అదే సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే ఉషశ్రీ చరణ్‌నుకు చాన్స్ ఇచ్చారు. పెనుగొండ నియోజకవర్గం బీసీకి ( కురుబ ) కంచుకోట అలాంటి నియోజకవర్గంలో ఎప్పుడు తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తూ వచ్చింది. వైయస్ ఆర్ పార్టీ ఆవిర్భావం నుంచి కూడా జగన్మోహన్ రెడ్డికి వెన్నంటే ఉంటూ వస్తున్న కృప శంకర్ నారాయణ కు 2019 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి జగన్ బరిలో నిలిపాడు. ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బి కే పార్థసారధి పై శంకర్ నారాయణ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అనంతరం శంకర్ నారాయణ కు జగన్మోహన్ రెడ్డి మంత్రి పదవిని కూడా కేటాయించారు. 2024 ఎన్నికల్లో శంకర్ నారాయణ ను అనంతపురం పార్లమెంటు అభ్యర్థిగా బరిలోకి దింపి అదే సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే ఉషశ్రీ చరణ్ ను పెనుగొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. కానీ ఆమె పరాజయం పాలయ్యారు. 2024 ఎన్నికల ఓటమి అనంతరం వైయస్సార్సీపీలో వర్గ విభేదాలు తారస్థాయికి చేరుకున్నాయి. బలమైన అభ్యర్థి శంకర్ నారాయణ కాదని ఉషాశ్రీ చరణ్ కు టికెట్ కేటాయించినప్పటి నుంచి కూడా పెనుగొండ నియోజకవర్గం లో వర్గ విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. నియోజకవర్గ ఇన్చార్జిను మార్చాలన్న ప్రతిపాదన జగన్ వరకు వెళ్లినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఉషశ్రీ చరణ్ శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షురాలుగా కూడా కొనసాగుతున్నారు. పెనుగొండ నుంచి పరిటాల రవీంద్ర మూడు సార్లు వరుసగా విజయం సాధించారు. ఆయన హత్య తర్వాత రవి భార్య పరిటాల సునీత ఒక్కసారి పెనుగొండ నుంచి గెలుపొందారు. మొత్తంగా ఇప్పటివరకు 8 సార్లు పెనుగొండ నుంచి టీడిపి విజయం సాధించింది. ఉషాశ్రీచరణ్‌ను పెనుగొండకు మార్చిన జగన్ 2019 ఎన్నికల్లో మాజీ మంత్రి శంకర నారాయణ వైసీపీ నుంచి గెలుపొందారు. ఆ తర్వాత పరిణామాలు మారిపోయాయి. అనంతపురం ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన శంకరనారాయణ.. తిరిగి పెనుకొండ నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ పదవి ఆశిస్తూ పావులు కదుపుతున్నారణ. మండల స్థాయిలో తన వర్గీయులతో సమావేశాలు పెట్టి మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారంట. పార్టీ అధ్యక్షుడు జగన్, ఇతర పార్టీ పెద్దల వద్దకు వెళ్లి నియోకవర్గ ఇన్చార్జ్ పదవి శంకర్ నారాయణకే ఇవ్వాలని పెనుగొండ సెగ్మెంట్ పరిధిలోని మండలాల నేతలు వత్తిడి తెస్తున్నారు. ఉష శ్రీ చరణ్ హైకమాండ్ దగ్గర తన పలుకుబడిని ఉపయోగించి పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నారంటూ శంకరనారాయణ వర్గీయుల్ని కొందర్ని పార్టీ నుంచి సస్పెండ్ చేయించారు. దాంతో పెనుగొండలో వారద్దరి మధ్య పరిస్థితి ఉప్పునిప్పులా తయారైందంటున్నారు . ఎప్పుడో వచ్చే ఎన్నికల కోసం వారిద్దరు అలా కుస్తీ పడుతుంటే.. ఇటీవల వారిద్దరికి పోటీగా మూడో వ్యక్తి సీన్లోకి వచ్చి ఇన్చార్జ్ పదవి కోసం పోటీ పడుతున్నారంట. ఉషాశ్రీ, శంకరనారాయణలను పెనుగొండ వైసీపీలో సైడ్ చేయడానికి శిల్పా అనే కొత్త నాయకురాలు ప్రయత్నిస్తున్నారనీ టాక్ నడుస్తోంది. ఇప్పటికే పెనుగొండ లో ఇద్దరు మాజీ మంత్రులు శంకర్ నారాయణ , ఉష శ్రీ చరణ్ లు రెండు వర్గాలుగా వైసీపీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే ఇన్చార్జ్‌గా ఉష శ్రీ చరణ్ ఏమాత్రం ప్రభావం చూపించలేకపోతున్నారని పార్టీ క్యాడర్ ఆరోపణలు గుప్పిస్తోంది.. ఈ క్రమంలో పెనుగొండ నియోజకవర్గం వైసీపీలో వర్గ విభేదాలను పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏ విధంగా పరిష్కారం చూపుతాడో వేచి చూడాల్సి ఉంది.

# అవంతికి లైన్ క్లియర్ అయినట్టేనా

విశాఖపట్టణం, ఏప్రిల్ 23, కూతురు కూటమిలో చేరితే మాజీ మంత్రి అవంతికి రూట్ క్లియర్ అయినట్లేనా? అవంతి కూటమిలో చేరేందుకు ద్వారాలు తెరిచినట్లేనా? ఇన్నాళ్లు అవంతి దారెటని సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన వార్తలకు కూతురి ఓటుతో సమాధానం దొరికినట్లేనా? వైసీపీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి అవంతి చూపంతా ఇప్పుడు కూటమివైపేనా? అంటే అవుననే సమాధానం రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది. స్టీల్ సిటీ విశాఖ నగరంలో పొలిటికల్ రూపు రేఖలు మారబోతున్నాయంట. 3రోజుల క్రితం జరిగిన జీవీఎంసీ మేయర్ అవిశ్వాస తీర్మానం ఓటింగ్ తో జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. విశాఖ మేయర్ పీఠాన్ని కూటమి కైవసం చేసుకోవడంతో జిల్లా పాలిటిక్స్ లో పెను మార్పులు చోటు చేసుకున్నాయి. కూటమి ఖాతాలోకి విశాఖ మేయర్ పీఠం వచ్చి చరడంతో ఇన్నాళ్లు ఒక లెక్క?ఇప్పుడొలెక్క మాదిరిగా మారిపోయాయి విశాఖ పాలిటిక్స్. అంతేకాదు?రాబోయే రోజుల్లో జిల్లా రాజకీయ ముఖచిత్రమే పూర్తిగా మారబోతుందన్న టాక్ పొలిటికల్ సర్కిల్స్ లో జోరుగా చక్కర్లు కొడుతోందటవిశాఖ మేయర్ పదవి కూటమికి దక్కడంలో మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ కుమార్తె,.6వ జీవీఎంసీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రియాంక కీలకపాత్ర పోషించారు. ఆమె వేసిన ఓటుతోనే మేయర్ పీఠం కూటమి ఖాతాలోకి చేరిపోయింది. అప్పటివరకు వైసీపీలో ఉన్న ఆమె..పార్టీకి అండగా నిలబడాలని విప్ కూడా జారీ చేశారు. కానీ సీన్ కట్ చేస్తే?తీరా ఓటింగ్ వచ్చే సమయానికి ఒక్కసారిగా కూటమికి మద్దతుగా నిలిచారు.మ్యాజిక్ ఫిగర్ 74 చేరుకోవడానికి అవంతి కుమార్తె వేసిన ఓటు కూటమికి ఆక్సీజన్ మాదిరిగా మారిందని టాక్ విన్పిస్తోంది. అప్పటివరకు వైసీపీకి అండగా నిలబడాలని విప్ సైతం జారీ చేసిన లక్ష్మి ప్రియాంక.. కూటమికి సపోర్ట్ చేయడంతో అంతా అవాక్కయ్యారట. ఆ తర్వాత వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన ఆమె..ఇంకా కూటమిలో మాత్రం చేరలేదు.ఇక రేపో మాపో కూటమిలో లక్ష్మీ ప్రియాంక చేరడం ఖాయమనే టాక్ జిల్లా రాజకీయాల్లో కోడై కూస్తోంది. ఒకవేళ కుమార్తె టీడీపీలో చేరితే.. ఆమె తండ్రి అవంతి శ్రీనివాస్ కూడా కుమార్తె బాటలోనే పయనించి కూటమిలో చేరతారంటూ ఓ వార్త జిల్లా రాజకీయాల్లో చక్కర్లు కొడుతోందట. కూతురి బాటలోనే తండ్రి పయనం అంటూ పొలిటికల్ సర్కిల్స్ లో జోరుగా చర్చ జరుగుతోంది.మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్..గత డిసెంబరులో వైసీపీకి రాజీనామా చేశారు. ఇపుడు ఆయన కూటమి వైపే అడుగులు వేస్తున్నారని అంతా ప్రచారం సాగుతోంది. కుమార్తె కూటమిలోకి అడుగు పెట్టడం ఖాయమని..తండ్రి అవంతి కూడా కుమార్తె బాటలోనే కూటమిలోకి ఎంట్రీ ఉంటుందంటూ విశాఖలో టాక్ నడుస్తోంది. అవంతి శ్రీనివాసరావు తన 15 ఏళ్ళ రాజకీయ జీవితంలో నాలుగు పార్టీలు మారారని అంతా అంటున్నారు.ఆయన ఏ పార్టీకి గాలి ఉంటే ఆ వైపుగా మారే పొద్దు తిరుగుడు పువ్వు లాంటి వారని అంతా అనుకుంటున్నారు. ఆయనను రాజకీయంగా ప్రవేశం కల్పించి ఎమ్మెల్యేని చేసింది ప్రజారాజ్యం పార్టీ అని అంతా గుర్తు చేస్తున్నారంట. ఆ తర్వాత 2014లో ఆయన టీడీపీలో చేరి అనకాపల్లి ఎంపీగా గెలిచారు. తిరిగి అయిదేళ్ళు గడవకుండానే టీడీపీని వీడి 2019 ఎన్నికల సమయంలో వైసీపీలో చేరి మూడేళ్ళ పాటు మంత్రిగా కూడా పనిచేశారు. అంతేకాదు వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడిగానూ వ్యవహరించారు.కూటమి వైపు అడుగులు వేయాలని చూస్తున్న అవంతిపై జిల్లా రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన రాజకీయంగా ఒక పార్టీలో నిలకడగా ఉండరని..పదే పదే పార్టీలు మారడం ఆయనకు అలవాటే అని సందేహం వ్యక్తం చేస్తున్నాయి. ఆయన రాజకీయ జీవితంలో ఎపుడూ విపక్ష ఎమ్మెల్యేగా లేరని గుర్తు చేస్తున్నారట.వైసీపీ హయాంలో మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్నపుడు చంద్రబాబు– లోకేష్ పవన్ ల మీద చేసిన కామెంట్స్ ని ఆయా పార్టీల నాయకులు మళ్ళీ గుర్తుచేస్తున్నారంట. అలాంటి వారిని పార్టీలో చేర్చుకోవద్దని పార్టీ పెద్దలను కోరుతున్నారుట. మరి అవంతి శ్రీనివాస్ చివరకు ఏ పార్టీలో చేరతారనేది రాబోయే రోజుల్లో ఓ క్లారిటీ రానుందని తెలుస్తోంది. కుమార్తె చేరిన తర్వాత చేరతారా లేదా ఇద్దరూ ఒకేసారి పార్టీలో చేరతారా అన్నది చూడాల్సి ఉంది. అసలు తండ్రీకూతురు కూటమిలో చేరతారా లేదా అన్నది కూడా సస్పెన్స్ అంటూ కూడా ఓ చర్చ జరుగుతోంది.

# కసిరెడ్డి అప్రవూర్..

## తూచ్... నాకేమి తెలియదు...

## వాళ్లు చెప్పినట్టే చేశా

గుంటూరు, ఒంగోలు, ఏప్రిల్ 23 ఏపీలో వైసీపీ పాలనలో చీపు లిక్కరును మద్యం బాబులకు అంటగట్టి.. భారీ ధరలతో వారిని దోచేసిన విషయం తెలిసిందే. అన్నీ ప్రభుత్వ మద్యం దుకాణాలే కావడం.. ఎక్కడా ఫోన్‌పే, గూగుల్ పే వంటి వాటినివినియోగించకపోవడం ద్వారా భారీ ఎత్తున నగదు అక్రమాలు జరిగాయని అప్పట్లోనే ఆరోపణలు గుప్పుమన్నాయి. దీనిని కూటమి సర్కారు వచ్చాక దుమ్ముదులిపే ప్రయత్నం చేసింది. తాజాగా కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి..ఉరఫ్ రాజ్ కసిరెడ్డిని పోలీసులు మంగళవారం సాయంత్రం వరకు విచారించారు.వాస్తవానికి సోమవారం.. అర్థరాత్రి నుంచి విడతల వారీగా రాజ్ కసిరెడ్డిని విచారిస్తూనే ఉన్నారు.. ఈ సందర్భంగా పలు కీలక విషయాలు కసిరెడ్డి వెల్లడించినట్టు అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. వీటిలో ప్రధానంగా నాలుగు అంశాలపై అధికారులు దృష్టి పెట్టారు. వైసీపీ హయాంలో తీసుకువచ్చిన మద్యం విధానానికి రూపకర్త ఎవరు? అన్నది ప్రధాన ప్రశ్న. దీనికి కసిరెడ్డి ఎలాంటి తడబాటు లేకుండానే.. వైసీపీ ముఖ్య నాయకులు అని చెప్పినట్టు తెలిసింది.ఈ ముఖ్య నాయకుల్లో వైవీ సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్ రెడ్డి ఉన్నట్టు చెప్పారు. అదేవిధంగా సాయిరెడ్డి పాత్ర కూడా ముఖ్యమేనని.. ఆయన ఇప్పుడు తప్పించుకుంటున్నారని చెప్పినట్టు తెలిసింది. ఇక, డిస్టిలరీల వ్యవహారం అంతా.. సాయిరెడ్డే చూసినట్టు చెప్పారని తెలిసింది. కొన్ని కొన్ని విషయాల్లో మాత్రమే తన ప్రమేయం ఉందని.. తాడేపల్లి, హైదరాబాద్, బెంగళూరు లలో జరిగిన నాలుగు కీలక సమావేశాల్లోనే నిర్ణయాలు జరిగాయని వివరించినట్టు సమాచారం.డిస్టరీల వ్యవహారం సహా.. మద్యం కేసుల విక్రయాలు.. లక్ష్యాలు పెట్టడం.. నిధుల విషయం అంతా.. కూడా.. తాడేపల్లికి చెందిన ముగ్గురు కీలక వ్యక్తులు చెబితేనే తాను చేసినట్టు కసిరెడ్డి వివరించినట్టు తెలిసింది. ఆ ముగ్గురులో అప్పటి సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కూడా ఉన్నట్టు చెప్పడం సంచలనంగా మారింది. ఎక్కడెక్కడ ఏయే మద్యం విక్రయించాలి. ఎవరిని వాడుకోవాలి.. అనే విషయాల్లో ఆయన ప్రమేయం ఉందని.. అదేవిధంగా అప్పటి ఓ మంత్రి ప్రమేయం కూడా ఉందని కసిరెడ్డి చెప్పినట్టు సమాచారం. ఇదిలావుంటే.. రాజ్ కసిరెడ్డి నుంచి మరిన్ని వివరాలు రాబట్టిన పోలీసులు కోర్టుకు ఆయనను హాజరుపరిచారు.

అంబటి రాంబాబు వార్నింగ్

సీనియర్ ఐపీఎస్ అధికారి, ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టుపై విపక్ష వైసీపీ ఘాటుగా స్పందించింది. ఈ మేరకు వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి అంబటి కూటమి సర్కారే కక్షపూరితంగా అరెస్టు చేయించిందని సంచలన ఆరోపణ చేశారు. అంతేకాకుండా ఈ అరెస్టులకు మూల్యం చెల్లించుకోక తప్పదంటూ అంబటి ఏకంగా టీడీపీ అధినేత, సీఎం నారా చంద్రబాబునాయుడుకు వార్నింగులు జారీ చేశారు. చంద్రబాబుకు వార్నింగ్ ఇస్తూ అంబటి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఎంతమందిని అరెస్టు చేస్తారు? అరెస్టు చేసి జైల్లో పెడితే? జైల్లోనే తాము చనిపోతామా? రాదా బెయిల్? ఏడాదికి అయినా వస్తుంది కదా. చాలా తప్పు చేస్తున్నారు చంద్రబాబు గారు, మీరు పెద్ద వారు. 75వ పుట్టిన రోజు జరుపుకున్న మీరు గుర్తు పెట్టుకోండి. దీనికి తగ్గ మూల్యం చెల్లిస్తారు" అంటూ అంబటి సంచలన వ్యాఖ్యలే చేశారు. అసలు పీఎస్ఆర్ ను అరెస్టు చేసిన కేసులో నిందితుడిగా ఉన్న కుక్కల విద్యా సాగర్ తో పాటు మరో ఇద్దరు ఐపీఎస్ అధికారులు కాంతి రాణా టాటా, విశాల్ గున్నీలకు కోర్టు ఇప్పటికే బెయిల్ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. కోర్టును ఆశ్రయించకుండా ఉన్న కారణంగానే పీఎస్ఆర్ ను అరెస్టు చేయగలిగారు అని ఆయన ఆరోపించారుఅయినా పీఎస్ఆర్ అరెస్టు చంద్రబాబు మార్గదర్శకత్వంలోనే జరిగిందని కూడా అంబటి ఆరోపించారు. చంద్రబాబు అరెస్టైన సమయంలో పీఎస్ఆర్ ఇంటెలిజెన్స్ చీఫ్ గా ఉన్నారని, తన అరెస్టులో కీలక భూమిక పీఎస్ఆర్ దేనని చంద్రబాబు భావించారని ఆయన ఆరోపించారు.

తన అరెస్టుకు కారకుడిగా నిలిచారన్న భావనతోనే పీఎస్ఆర్ ను చంద్రబాబు అరెస్టు చేయించారన్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు కూడా ఓ విషయాన్ని గుర్తించాలని.. టీడీపీ సర్కారే ఎల్లకాలం అధికారంలో ఉండదని ఆయన హెచ్చరించారు. మరో పార్టీ ప్రభుత్వం వస్తే మీ పరిస్థితి ఏమిటని కూడా ఆయన పోలీసులను హెచ్చరించారు. ఐపీఎస్ లు అయినా, ఐఏఎస్ లు అయినా వారి పరిధి దాటి వ్యవహరించరని అంబటి అన్నారు. అయితే ఇప్పుడు మాత్రం పోలీసుల తీరు అందుకు విరుద్ధంగా ఉందని అంబటి ఆరోపించారు.జగన్ కు ఎవరు దగ్గరగా ఉన్నా? వారంతా తమకు శత్రువులే అన్నట్లుగానే చంద్రబాబు భావిస్తున్నారని అంబటి వ్యాఖ్యానించారు. అసలు ఏపీలో మద్యం కుంభకోణమే జరగకున్నా.., ఎదో జరిగిందంటూ రాజ్ కసిరెడ్డిని అరెస్టు చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వమే మద్యం విక్రయిస్తే అవినీతి ఎక్కడ జరుగుతుందని ఆయన ప్రశ్నించారు.

అయినా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడితే కదా అవినీతి జరిగేది అని కూడా ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు జరుగుతున్న వాటికంతా చంద్రబాబు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. చంద్రబాబు లేకుంటే ఆయన కుమారుడు లోకేశ్ అయినా మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. కూటమి సర్కారు కేవలం 11 నెలల వ్యవధిలో వచ్చిన వ్యతిరేకత దేశంలో ఏ ఒక్క ప్రభుత్వం మీద రాలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న చంద్రబాబు? అందులో భాగంగానే రోజుకు ఒకరిని అరెస్టు చేస్తూ ప్రజల దృష్టిని మరల్చుతున్నారని ఆయన ఆరోపించారు.

# సైనిక దుస్తుల్లో వచ్చి మారణహోమం

జమ్మూ కాశ్మీర్‌లోని మినీ స్విట్జర్లాండ్‌గా భావించే పహల్గామ్‌లోని బైసరన్ లోయ అందాలను.. అక్కడి ప్రకృతిని చూసి ఆనందించాలని వచ్చిన పర్యాటకుల ఆశలు గల్లంతయ్యాయి. పక్కా ప్లాన్ వేసుకుని ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు.. 27 మందిని పొట్టనపెట్టుకున్నారు. మరో 20 మంది ప్రాణాల కోసం చావు బతుకుల మధ్య ఆస్పత్రుల్లో పోరాటం చేస్తున్నారు. కాశ్మీర్ అందాలను ఆస్వాదించాలని వచ్చిన ఆ టూరిస్ట్‌లు.. అచేతన స్థితిలో పడిపోయారు. ఈ క్రమంలోనే పహల్గామ్ ఉగ్రదాడికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు.. మీడియా, సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. అందులో ఒక ఫోటో ఇప్పుడు అందరి హృదయాలను కదిలిస్తోంది. ఓ వ్యక్తి మరణించగా.. అతడి పక్కనే భార్య ఏడుస్తున్న ఫోటో.. ఇప్పుడు అందరి కంట కన్నీరును పెట్టిస్తోంది.కొత్తగా పెళ్లి చేసుకుని.. హనీమూన్ కోసం జంటగా వచ్చిన ఆ ఇద్దరిలో ఇప్పుడు ఒక్కరే మిగిలారు. ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో భర్త ప్రాణాలు కోల్పోగా.. ఆ మృతదేహం పక్కనే భార్య రోదిస్తున్న ఫోటో ఇప్పుడు వైరల్ కావడంతో అది అందరినీ కలచి వేస్తోంది. ఎంతో ఆనందంగా జరిగిన ట్రిప్.. ముగిసే సమయంలోనే ఉగ్రవాదుల దాడి కారణంగా ఒక్కసారిగా తారుమారైంది. హనీమూన్‌కి వచ్చిన తమపై దాడి చేశారని.. తన భర్తను దగ్గర నుంచి కాల్చి చంపినట్లు మహిళ వణుకుతున్న గొంతుతో చెప్పింది. తాను అక్కడే కూర్చుని భేల్ పూరి తింటున్న సమయంలో తన భర్త పక్కనే ఉన్నాడని.. అంతలోనే ఓ వ్యక్తి వచ్చి తన భర్తను నువ్వు ముస్లింవా అని అడిగినట్లు చెప్పింది. అందుకు తాను ముస్లిం కాదని తన భర్త చెప్పడంతో కాల్చి చంపినట్లు ఆమె కన్నీరు మున్నీరు అయింది. భర్త శవం పక్కన కూర్చుని ఉన్న ఆ యువతి ఫోటో ఇప్పుడు అందరితో కన్నీరు పెట్టిస్తోంది.అప్పటివరకు సంతోషంగా కాశ్మీర్ అందాలను, హిమాలయాలను, పచ్చటి చెట్లు, గడ్డి భూములను చూసి ప్రపంచాన్ని మైమరిపోయిన టూరిస్టులు.. క్షణాల్లోనే ప్రాణాలు విడిచారు. ఈ దాడికి లష్కరే తోయిబా ప్రాక్సీ సంస్థ అయిన "ది రెసిస్టెన్స్ ఫ్రంట్" ఉగ్ర సంస్థ బాధ్యత ప్రకటించింది. ఇక ఈ ఉగ్రదాడి తర్వాత ఆ ప్రాంతం మొత్తం భీతావహ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం అక్కడి దాడికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తమను, తమ వారిని కాపాడాలి అంటూ కన్నీటితో అందరినీ వేడుకుంటున్న వీడియోలు కలిచివేస్తున్నాయి. "ప్లీజ్ నా భర్తను రక్షించండి" అంటూ ఓ మహిళ ఏడుస్తూ బతిమిలాడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఇక సైనిక దుస్తుల్లో వచ్చిన ఏడుగురు ఉగ్రవాదులు.. ఈ మారణహోమానికి తెరలేపినట్లు ప్రాణాలతో బయటపడిన ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. కనిపించిన వారిని కనిపించినట్లే పాయింట్ బ్లాంక్‌లో తుపాకీ పెట్టి కాల్చినట్లు పేర్కొన్నారు. అది ఒక భయానక సంఘటనగా వారు అభివర్ణిస్తున్నారు. మినీ స్విట్జర్లాండ్‌గా పిలుచుకునే అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్‌గామ్‌లోని బైసరన్ ప్రాంతం.. ప్రకృతి రమణీయతకు పెట్టింది పేరు. దీంతో దేశవిదేశాలకు చెందిన పర్యాటకులు బైసరన్ లోయ ప్రాంతాన్ని చూసేందుకు వస్తారు. అయితే అలాంటి టూరిస్ట్‌లను లక్ష్యంగా చేసుకుని..ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు దాడి చేశారు. ఇక ఈ ఉగ్రదాడికి పాల్పడింది తామే అంటూ టీఆర్ఎఫ్ ప్రకటించింది.దాదాపు 40 మంది పర్యాటకులను చుట్టుముట్టి.. అత్యంత సమీపం నుంచి కాల్పులు జరపడంతో వారు అక్కడికక్కడే రక్తపు మడుగులో పడి ప్రాణాలు విడిచారు. మతం ఏంటని.. పేరు ఏంటని అడిగి మరీ కాల్పులు జరిపినట్లు పర్యాటకులు చెబుతున్నారు. ఐడీ కార్డులు ఇవ్వాలని వారిని బెదిరించినట్లు చెప్పారు. గాయపడిన క్షతగాత్రులు మహారాష్ట్ర, గుజరాత్, యూపీకి చెందిన వారుగా గుర్తించారు. పలువురు విదేశీ పర్యాటకులు కూడా మృతుల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. మరికొందరు బుల్లెట్ గాయాలతో ప్రాణాలు దక్కించుకునేందుకు ఆర్తనాదాలు చేశారు. ఇక బైసరన్ ప్రాంతంలో తుపాకీ కాల్పుల శబ్దాన్ని విన్న సైన్యం.. హుటాహుటిన అక్కడికి చేరుకుంది. హెలికాప్టర్ సాయంతో గాయపడిన వారిని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ బైసరన్ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉండటంతో బాధితులను వేగంగా తరలించడం సైన్యానికి కష్టతరం అయింది.మరోవైపు.. త్వరలోనే మంచు కొండల్లో పవిత్రమైన అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కానున్న వేళ.. ఈ భారీ ఉగ్రదాడి జరగడం తీవ్ర సంచలనంగా మారింది. ఉగ్రవాద దాడి కోసం వాడుచి ఉగ్రవాదులకు బైక్‌లను అందించి ఉండవచ్చని భద్రతా సంస్థలు అనుమానిస్తున్నాయి. సంఘటనా స్థలానికి సమీపంలో లభించిన అనుమానాస్పద బైక్ ఎవరిదో తెలుసుకోవడానికి దర్యాప్తు జరుగుతోంది.పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి దేశాన్నే కాదు.. యావత్ ప్రపంచాన్నిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్‌కి తమ మద్దతును తెలియజేస్తున్నాయి. పహల్గామ్‌లో దాడి జరిగిన ప్రదేశం దగ్గర నంబర్ ప్లేట్ లేని నల్లటి బైక్ ఎవరిది? అనే విషయం ప్రస్తుతం చర్చణీయాంశంగా మారింది. 38 రోజుల పాటు కొనసాగే అమర్‌నాథ్ యాత్ర జులై 3వ తేదీన ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది యాత్రికులు రెండు మార్గాల్లో చేరుకోనున్నారు. అనంత్‌నాగ్ జిల్లాలో పహల్గాం మార్గంలోనే 48 కిలోమీటర్ల మేర ఉండగా.. 14 కిలోమీటర్ల మార్గం గండేర్బల్ జిల్లా నుంచి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో తాజాగా పర్యాటకులపై ఉగ్రదాడి జరగడం అమర్‌నాథ్ యాత్రికులకు తీవ్ర భయాందోళన కలిగిస్తోంది.

# ఎఫ్ ఎల్ ఎన్ కు నాలుగు పాఠశాలలు ఎంపిక



కమాన్ పూర్ మండలంలోని నాలుగు పాఠశాలలు ఎఫ్ ఎల్ ఎన్ కు ఎంపికైనట్లు జిల్లా విద్యాధికారి డి మాధవి తెలిపారు. ఎంపికైన పాఠశాలల కు ఎంపిక పత్రాలను జిల్లా విద్యాధికారి మాధవి రాజాపూర్ పాఠశాల హెచ్ఎం మెరుగు రాజమౌళికి అందజేశారు.

2024-25 విద్యా సంవత్సరం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా (ఎఫ్ ఎల్ ఎన్) ప్రాథమిక భాష మరియు గణిత సామర్థ్యాల బోధన భాగంగా జిల్లా విద్యాధికారి డి మాధవి ఆధ్వర్యంలో అన్ని పాఠశాలలో కనీస సామర్థ్యాలను పెంపొందించే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా బేస్ లైన్ మిడ్లైన్ మరియు ఎండ లైన్ పరీక్షలను జిల్లాలోని అన్ని పాఠశాలల్లో నిర్వహిస్తూ డిఆర్పీలు మరియు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు మండల విద్యాధికారులు పకడ్బందీ పర్యవేక్షణ చేస్తూ కార్యక్రమం యొక్క విధి విధానాలు ఏ విధంగా అమలుపరచబడుతున్నాయో పరిశీలిస్తూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేస్తూ కార్యక్రమాన్ని కొనసాగించడం జరిగింది. అంతే పరీక్ష తదనంతరము కమాన్ పూర్ మండలం నుండి నాలుగు పాఠశాలలు ఎంపీపీ ఎస్ రాజాపూర్ ఎంపీపీ ఎస్ ములకలపల్లి ఎంపీపీ ఎస్ గొల్లపల్లి మరియు ఎంపీ యుపిఎస్ నాగారం పాఠశాలలో చాంపియన్లుగా ఎన్నికవ్వడం జరిగింది. మంగళవారం పెద్దపల్లి కలెక్టర్ ఆడిటోరియంలో ఈ పాఠశాలల యొక్క విద్యార్థుల సామర్థ్యాలను ప్రత్యక్షంగా అధికారుల ముందు ప్రదర్శన చేసి పరీక్షించడం మరియు అభినందించడం జరిగినది.

# ఉగ్రదాడిలో విశాఖ వాసి మృతి



విశాఖపట్నం జమ్మూకశ్మీర్, అనంతనాగ్ జిల్లాలోని పహెల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి లో విశాఖ వాసి చంద్ర మౌళి రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి మృతి చెందారు. హఠాత్తుగా దాడికి తెగబడ్డ ఉగ్రవాదులను చూసి పారిపోతున్న అతనిని వెంటాడి మరీ కాల్చి చంపారు. తనను చంపొద్దని వేడుకున్నా ఉగ్రవాదులు కనికరించలేదు. విశాఖ నుంచి ఈ నెల 18న జమ్ము కాశ్మీర్కు ఆరుగురు వెళ్లారు. చంద్రమౌళి ఆయన సతీమణి నాగమణితో పాటు మరో ఇద్దరు దంపతులు వెళ్లారు. చంద్రమౌళి మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి అయింది. ఆయన మృతదేహాన్ని ఎయిర్ లిఫ్టింగ్ ద్వారా విశాఖకు తరలించారు. దీంతో చంద్రమౌళి కుటుంబ సభ్యుల్లో విషాదం అలముకుంది.

# అక్షరాలా 400 నిమిషాలు..

## అభిమానులకు నాగ చైతన్య ఊహించని సర్ప్రైజ్!

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23, (న్యూస్ పల్స్) చాలా కాలం తర్వాత అక్కినేని నాగచైతన్య 'తండేల్' చిత్రం తో భారీ బ్లాక్ బస్టర్ హిట్ కొట్టి అక్కినేని అభిమానుల్లో ఫుల్ జోష్ ని నింపిన సంగతి తెలిసిందే. అంతకు ముందు నాగ చైతన్య నటించిన సినిమాలు మాత్రమే కాదు, అక్కినేని కుటుంబ హీరోల సినిమాలన్నీ బాక్స్ ఆఫీస్ వద్ద డబుల్ డిజాస్టర్స్ గా నిలిచాయి. అభిమానులు అక్కినేని హీరోల బాక్స్ ఆఫీస్ స్టామినా పై ఆశలు వదిలేసుకుంటున్న సమయంలో నాగ చైతన్య 'తండేల్' ద్వారా వాళ్లకు సరికొత్త ఆశలు చిగురించేలా చేసాడు. ఈ సినిమా అక్కినేని కుటుంబానికి మొట్టమొదటి వంద కోట్ల సినిమా అని చెప్పొచ్చు. ఈ చిత్రానికి ముందే నాగ చైతన్య 'దూత' అనే వెబ్ సిరీస్ ద్వారా కం బ్యాక్ ఇచ్చాడు. విక్రమ్ కే కుమార్ దర్శకత్వం లో తెరకెక్కిన ఈ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ అయ్యి సెన్సేషనల్ హిట్ గా నిల్చింది.అమెజాన్ ప్రైమ్ సంస్థలో అత్యధిక వ్యూస్ ని సొంతం చేసుకున్న సిరీస్ గా ఇది సరికొత్త రికార్డు ని నెలకొల్పింది. ఈ సిరీస్ కి సీక్వెల్ కూడా త్వరలోనే రాబోతుంది. ఈ సీక్వెల్ ఎప్పుడు వస్తుంది అనే దానిపై క్లారిటీ రాలేదు కానీ, నాగ చైతన్య చేసిన మరో వెబ్ సిరీస్ గురించి క్లారిటీ వచ్చేసింది. ప్రస్థానం, వెన్నెల, రిపబ్లిక్ లాంటి అద్భుతమైన చిత్రాలను టాలీవుడ్ కి అందించిన దేవాకట్టా, నాగ చైతన్య తో మయసభఅనే పొలిటికల్ వెబ్ సిరీస్ ని రూపొందించాడు. సుమారుగా 400 నిమిషాలు, అంటే 6 గంటలకు పైగా ఉండే ఈ వెబ్ సిరీస్ ని సోనీ లివ్ సంస్థ స్ట్రీమింగ్ చేయబోతుంది. ఈ వెబ్ సిరీస్ గురించి దేవాకట్టా మాట్లాడుతూ ఈ ఏడాది చివర్లో ఈ వెబ్ సిరీస్ ని సోనీ లివ్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని చెప్పుకొచ్చాడు.దేవాకట్టా పొలిటికల్ థ్రిల్లర్స్ ని తీయడం లో సిద్ధహస్తుడు. ఒక్కమాటలో చెప్పాలంటే ఆయనంత గ్రిప్పింగ్ గా సౌత్ లో పొలిటికల్ మూవీస్ ఎవ్వరూ చెయ్యలేరు అని చెప్పడం లో ఎలాంటి అతిశయోక్తి లేదు. ముఖ్యంగా ఆయన రాసే డైలాగ్స్ చిరకాలం మన మనస్సులో గుర్తుండిపోయేలా ఉంటాయి. అలాంటి డైరెక్టర్ తో ఇలాంటి వెబ్ సిరీస్ చేయడాన్ని చూస్తుంటే మరోసారి నాగచైతన్య కుంభస్థలం బద్దలు కొట్టేలా ఉన్నాడని అంటున్నారు విశ్లేషకులు. త్వరలోనే ఈ వెబ్ సిరీస్ కి సంబంధించి మరికొన్ని వివరాలు తెలియనున్నాయి. ఇకపోతే నాగ చైతన్య ప్రస్తుతం 'విరూపాక్ష' డైరెక్టర్ కార్తీక్ తెరకెక్కిస్తున్న మిస్టిక్ థ్రిల్లర్ లో నటిస్తున్నాడు. శరవేగంగా షూటింగ్ కార్యక్రమాలను జరుపుకుంటున్న ఈ సినిమా ఆడియన్స్ ని షాక్ కి గురి చేసేలా ఉంటుందని అంటున్నారు. ఈ ఏడాదిలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.

# వేములవాడ రాజన్న ఆలయ 29 రోజుల హుండీ లెక్కింపు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు బుధవారం రోజున ఆలయ ఓపెన్ స్లాబ్ నందు నిర్వహించగా29 రోజుల హుండీ ఆదాయం 2 కోట్ల, ఒక లక్ష, 53,000,852 రూపాయలు, బంగారం184 గ్రాములు, వెండి12 కిలోల300 గ్రాములు వచ్చింది.

హుండీ లెక్కింపు ఆలయ ఈవో కె. వినోద్ రెడ్డి పర్యవేక్షణలో మరియు సహాయ కమిషనర్ కార్యాలయం జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్, ఎస్పీఎఫ్ సిబ్బంది పరిశీలనలో నిర్వహించారు.

ఆలయ సిబ్బంది, శివరామకృష్ణ భజన మండలి సేవాసమితి సభ్యులు హుండీ లెక్కింపు నందు పాల్గొన్నారు.

# విజయవాడ నగరంలో సందడి

## చేసిన సారంగపాణి చిత్ర యూనిట్

విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న కనకదుర్గమ్మను సారంగపాణి జాతకం చిత్ర యూనిట్ దర్శించుకున్నారు. అమ్మవారిని హీరో ప్రియదర్శి, హీరోయిన్ రూప కోడవాయూర్, చిత్ర దర్శకుడు ఇంద్రకంటి మోహనకృష్ణ, నిర్మాత శివలింగ కృష్ణ ప్రసాద్ దర్శించుకున్నారు. వారికి దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దుర్గమ్మ దర్శనం అనంతరం అమ్మవారి చిత్రపటం ,ప్రసాదాన్ని దేవస్థానం వేద పండితులు అందజేసారు. సారంగపాణి జాతకం చిత్రం విజయవంతం కావాలని దుర్గమ్మ ను వేడుకున్నారు.

# నా ఆడియో ను వక్రీకరించి వైరల్ చేస్తున్నారు..

## సంజీవరెడ్డి... నారాయణ్‌ఖేడ్ ఎమ్మెల్యే




**నారాయణ్‌ఖేడ్ ప్రజాబలం ప్రతినిధి:**పేరున్న మీడియా సంస్థ లు కూడా ఆ ఆడియో ను ప్లే చేస్తున్నాయి.

తాగునీటి సమస్య గురించి నాకు మామిడి మహేష్ అనే వ్యక్తి ఒకరు ఫోన్ చేసారు.

జాబ్ గురించి మాట్లాడిన అంశాన్ని మరోక అంశంకు జోడించి ఆడియో వైరల్ చేస్తున్నారు.

ప్రభుత్వ నిర్ణయాలు మనం ముందే ఎలా చెప్తామని నేను అన్నాను... దానిని మరోకరకంగా తీసుకెల్తున్నారు..

దీని వెనక బిఆర్ఎస్ ఉంది.

ముక్కు సూటిగా మాట్లాడం నా అలవాటు... దానికి ఇంత రాద్ధాంతం ఎందుకు.

నేను ఎవ్వరికీ బయపడను... ఆడియో వైరల్ చేస్తున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తా.

# సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ నీ కలిసినచామల కిరణ్ కుమార్ రెడ్డి



**సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** రైల్ నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ పరిధిలోని హైదరాబాద్ నుండి రాయగిరి(యాదగిరిగుట్ట)వరకు ఎంఎంటిఎస్ రైలు కొసం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పిస్తానన్నారు.

తెలంగాణ తిరుపతి అయినటువంటి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనం కోసం వచ్చే భక్తులకు, హైదరాబాద్ కు అప్ అండ్ డౌన్ చేసే కార్మికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

భువనగిరి, ఆలేరు, జనగాం, రామన్నపేటలో, పనులు



రైళ్ల రాకపోకల సమయాలు మార్పు , మరియు అండర్ పాస్ బ్రిడ్జ్ నిర్మాణాల కోసం ఇటీవలే పార్లమెంట్లో ప్రస్తావించిన పలు అంశాలు మరియు కేంద్ర రైల్వే శాఖ మంత్రి ని కలిసి విషయాలపై సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ తో కులంకశంగా చర్చించి వెంటనే పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని మేమరండం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, వరంగల్ ఎంపీ శ్రీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.

# అర్హులకు రాజీవ్ యువ వికాసం పథకం వర్తింపజేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 :** నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన లబ్దిదారులకు పథకం ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ.జి.ఎం. వై.సురేష్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆర్. ఎం. మురళీమోహన్రావు లతో కలిసి ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనార్టీ సంక్షేమశాఖల అధికారులు, బ్యాంకర్లు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తుల పరిశీలన, అర్హుల ఎంపిక అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాయితీతో కూడిన రుణ సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో పథకంలో భాగంగా అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈ నెల 30వ తేదీ లోగా అర్హులను ఎంపిక చేసి జాబితా సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లాలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన అభ్యర్థులు 17 వేల 545 మంది దరఖాస్తు చేసుకోగా 5 వేల 341 యూనిట్లు లక్ష్యంగా 73 కోట్ల 76 లక్షల రూపాయల రాయితీ, 21 కోట్ల 52 లక్షల రూపాయల బ్యాంక్ రుణం అందించడం జరుగుతుందని,షెడ్యూల్డ్ తెగలకు చెందిన అభ్యర్థులు 4 వేల 202 మంది దరఖాస్తు చేసుకోగా 1 వేయి 644 యూనిట్లకు గాను 17 కోట్ల 93 లక్షల రూపాయల రాయితీ, 4 కోట్ల 5 లక్షల రూపాయల బ్యాంక్ రుణం,వెనుకబడిన తరగతులకు చెందిన 30 వేల 14 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 3 వేల 907 యూనిట్లు లక్ష్యం కాగా బ్యాంక్ రుణం, రాయితీ కలిపి 45 కోట్ల 35 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని,ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన 1 వేయి 47 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 698 యూనిట్లు లక్ష్యం కాగా బ్యాంక్ రుణం, రాయితీ కలిపి 8 కోట్ల 10 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మైనార్టీకి చెందిన 3 వేల 107 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 650 యూనిట్లు లక్ష్యంగా బ్యాంక్ రుణం,రాయితీ కలిపి 7 కోట్ల 51 లక్షల రూపాయలు, క్రిస్టియన్ మైనార్టీకి చెందిన 137 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 89 యూనిట్లు లక్ష్యంగా 1 కోటి 42 లక్షల రూపాయలు రాయితీ, 44 లక్షల రూపాయలు బ్యాంక్ రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ నెల 30వ తేదీ లోగా అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసి మండలాల వారిగా జాబితా రూపొందించాలని, ఇట్టి జాబితాను సంబంధిత బ్యాంక్ అధికారులకు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ అధికారి దుర్గాప్రసాద్, జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, పరిశ్రమల శాఖ జి.ఎం., జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై దాడి

## 9మంది పేకాట పట్టివేత,నగదు,సెల్ ఫోన్స్ స్వాధీనం



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తా సమీపంలోని నిర్మానుష్య ప్రదేశంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడిచేసి పేకాట ఆడుతున్న 9మందిని పట్టుకోన్నట్లు ఎస్సై సురేష్ బుధవారం తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం.పట్టుబడిన వారి వద్ద నుండి రూ.3470 నగదు,5 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఉత్కూర్ కి చెందిన తుమ్మల సునీల్, సత్యసాయి నగర్ కు చెందిన సనీర్,ఉత్కూర్ కు చెందిన ఏనుగుల తిరుపతి, గౌరువంతుల ప్రశాంత్, కడమండ్ల శేఖర్,సత్య సాయి నగర్ కు చెందిన బుఖ్య రాజు,రాచర్ల రాకేష్,ఉత్కూర్ కు చెందిన ముప్పు శ్రీధర్, సత్యసాయి నగర్ కు చెందిన పేరం పోచం పట్టుబడిన వారిలో ఉన్నారు.

# కోతుల వల్లనే జిన్నారం శివుని విగ్రహం ధ్వంసం

## ప్రజా శాంతికి విఘాతం కలిగిస్తే చట్టరిత్య కఠిన చర్యలు తప్పవు

## మల్టీ జోన్ -2 ఐజిపి పి.సత్యనారాయణ ఐపిఎస్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నందు ఐజి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా,జిన్నారం గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న శివాలయం ముందు ఉన్న శివుని విగ్రహం ధ్వంసం అయిన విషయమై 22.04.2025 నాడు సాయంత్రం జిన్నారం మండలంలో జరిగిన సంఘటనల పై జిల్లా ఉన్నత అధికారులచే దర్యాప్తు చేయించగా విచారణ అనంతరం తెలిసినది ఏమనగా 19.04.2025 నాటి సాయంత్రం 5:24 గంటల సమయంలో కొన్ని కోతులు వచ్చి శివుని విగ్రహం గుట్ట పై నుండి క్రిందికి తోసివేయడంతో క్రిందపడిన శివుని విగ్రహం ధ్వంసం చేసినట్లు విచారణలో తెలిసింది.వివరాలలోనికి వెళితే నిన్న తేది: 22.04.2025 నాడు సాయంత్రం గేమ్స్ ఆడుకొని శివాలయం వైపు నుండి వస్తున్న మదర్సా విద్యార్థులను చూసిన కొందరు స్థానికులు వారిని



ప్రశ్నించిన అనంతరం శివాలయం వద్ద ధ్వంసమైన శివుని విగ్రహాన్ని చూసి,మదర్సా విద్యార్థులే ఈ పని చేసినట్లుగా భావించి,పూర్తి వాస్తవాలను తెలుసుకోకుండా కొంత మంది వ్యక్తులు పెద్ద సంఖ్యలో వెళ్ళి మదర్సా లో ఆస్థి నష్టం చేయడం జరిగింది,వాస్తవాలను తెలుసుకోకుండా తప్పుడు ప్రచారాలు చేసి,ప్రజలను రెచ్చగొట్టే విధంగా వాఖ్యలు చేస్తూ, ప్రజా శాంతికి భంగం కలిగిస్తే సహించేది లేదని, అట్టి వ్యక్తులపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు,గతంలో జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరిగాయని,గత 6 నెలల క్రితం సదాశివపేటలో ఓ గుడిలో ఆవులు ధ్వంసం చేస్తే ఇదే విధంగా తప్పుడు ప్రచారం చేయడం జరిగిందని,విచారణలో వాస్తవాలు రాబట్టి సమస్యకు పరిష్కారం చూపడం జరిగిందని అన్నారు,జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ప్రజలందరూ మత సామరస్యం కలిగి ఉండాలని,శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. ఎవ్వరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని, ఇలాంటి సంఘటనలు ఎదురైనప్పుడు సమీప పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు,సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యల చేసినా, సోషల్ మీడియాలో పోస్ట్ లు పెట్టినా చట్టరిత్య కఠిన చర్యలు ఉంటాయని ఐజి హెచ్చరించారు,అట్టి సంఘటనలో అనవసర రూమర్స్ ప్రచారం చేసి,ప్రజా శాంతికి విఘాతం కలిగించిన వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుందని అన్నారు.ఈ సమస్యను జటిలం కాకుండా త్వరితగతిన స్పందించిన సంగారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి,వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి ఐపిఎస్,సంగారెడ్డి జిల్లా అధికారులను, సిబ్బందిని ఐజి అభినందించారు,ఈ ప్రెస్ మీట్ నందు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్, వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి, ఐపిఎస్,తదితరులు ఉన్నారు.

# వేములవాడలో ఉగ్ర దాడిని ఖండిస్తూ బిజెపి నేతల కొవ్వొత్తుల ర్యాలీ.

## పాకిస్తాన్ డౌన్, డౌన్, ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గం ప్రాంతంలో జరిగిన ఉగ్రవాద దాటిన తీవ్రంగా ఖండిస్తూ, వేములవాడ పట్టణంలోని బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాకిస్తాన్ డౌన్, డౌన్ అంటూ, ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. ఉగ్రవాద చర్యను పిరికిపంద చర్యగా వారు అభివర్ణించారు.


ఇదే సమయంలో పర్యాటకుల ఆత్మకు శాంతి కలగాలంటూ మౌన ప్రదర్శన చేశారు. వేములవాడ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి ప్రధాన వీధుల గుండా ర్యాలీ అమరవీరుల స్థూపం వరకు నిర్వహించిన ఈ ర్యాలీకి ప్రజల నుండి విశేషణ స్పందన లభించింది.

జమ్మూ కాశ్మీర్ పహల్గం ఘటనలో ఇప్పటివరకు28 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. మృతుల్లో పర్యాటకులతో పాటు సాధారణ పౌరులు ఉన్నట్టు సమాచారం.

బిజెపి నేతలు మాట్లాడుతూ ఉగ్రవాదానికి పూర్తి ముగింపు రావాల్సిన అవసరం ఉందన్నారు. భారత భద్రత బలగాలు ధైర్యంగా ఎదుర్కొంటున్నయని, దేశ ప్రజలు వారి పట్ల సంఘీభావం చాటాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు చంటి మహేష్, పిన్నింటి హనుమాన్లు, సగ్గు రాహుల్, కటకం శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, రేగుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పరుగుల రారాజు 'భారతరత్న' సచిన్ టెండూల్కర్ -నేడు ఆయన జన్మదినం




ప్రపంచ క్రికెట్ క్రీడా చరిత్రలో ప్రఖ్యాతి గాంచిన భారతీయ ఆటగాడు సచిన్ రమేష్ టెండుల్కర్. క్రికెట్ క్రీడకు భారతదేశంలో అత్యధిక జనాదరణకు కారకుడై, చిన్న పిల్లలు మొదలు ముసలివాళ్ళ మనసులను సైతం దోచుకున్న వర్తమాన క్రికెటర్ టెండుల్కర్ ఏప్రిల్ 24, 1973 న జన్మించాడు.

16-నవంబర్-2013 నాడు తన 40వ ఏట 200వ టెస్ట్ మ్యాచ్ పూర్తి చేసి, అంతర్జాతీయ క్రీడారంగం నుంచి విరమించుకుంటున్న సందర్భంలో భారతప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారమైన భారత రత్నను ఈయనకు ప్రకటించింది. ఈ విధంగా ఈ అవార్డును పొందిన ప్రథమ క్రీడాకారునిగా మరో రికార్డు నెలకొల్పాడు సచిన్ టెండూల్కర్. ఈనాడు భారత్ లో ఈ క్రీడకు ఇంత జనాదరణ ఉందంటే అదంతా సచిన్, అతని ఆట తీరు కూడా ఒక కారణం. 1990 దశకంలో భారత క్రికెట్ లో మెరుపులు మెరిపించి ప్రేక్షకులను ఉర్రూతలూగించిన ఆటగాడు సచిన్. భారత జట్టుకు ఆపద్భాంధవుడిగా ఎన్నో విజయాలు అందజేసిన ఈ ముంబాయికి చెందిన బ్యాట్స్‌మెన్ ను పొగడని వారు లేరనే చెప్పవచ్చు. 2002లో విజ్డెన్ పత్రిక టెస్ట్ క్రికెట్ లో ఆస్ట్రేలియాకు చెందిన డాన్ బ్రాడ్‌మెన్, వన్డే క్రికెట్ లో వెస్ట్ఇండీస్ కు చెందిన వివియన్ రిచర్డ్స్ ల తర్వాత క్రికెట్ క్రీడా ప్రపంచంలోనే సచిన్ ను రెండో అత్యున్నత బ్యాట్స్‌మెన్ గా ప్రకటించింది. 2003లో మళ్ళీ తిరగరాసి వన్డే క్రికెట్ లో వివియన్ రిచర్డ్స్‌ను రెండో స్థానంలోకి నెట్టి సచిన్ ను అగ్రస్థానంలో నిలబెట్టారు. అతని యొక్క ఆటతీరు, ఆట లోని నైపుణ్యం ఎంత చూసినను తనివి తీరదని అభిమానుల నమ్మకం. అతను అవుటైన వెంటనే టి.వి.లను కట్టేసిన సందర్భాలు, స్టేడియం నుంచి ప్రేక్షకులు వెళ్ళిన సందర్భాలు కోకొల్లలు. టెస్ట్ రికార్డులు చూసిననూ, వన్డే రికార్డులు చూసిననూ అడుగడుగునా అతని పేరే కనిపిస్తుంది. లెక్కకు మించిన రికార్డులు అతని సొంతం. టెస్ట్ క్రికెట్ లో అత్యధిక పరుగులలో అక్టోబర్ 17, 2008 న వెస్ట్ఇండీస్ కు చెందిన బ్రియాన్ లారాను అధికమించి మొదటి స్థానం సంపాదించాడు. వన్డే క్రికెట్ లో అత్యధిక పరుగుల రికార్డు అతనిదే. ఇక సెంచరీల విషయంలో అతనికి దరిదాపుల్లో ఎవరూ లేకపోవడం గమనార్హం. లిటిల్ మాస్టర్ లేదా మాస్టర్ బ్లాస్టర్ అని పిలువబడే సచిన్ 1989లో అంతర్జాతీయ క్రికెట్ లో ఆరంగేట్రం చేశాడు. 1997-1998లో రాజీవ్ గాంధీ ఖేల్‌రత్న పొంది ఈ అవార్డు స్వీకరించిన ఏకైక క్రికెట్ క్రీడాకారుడిగా నిల్చాడు. ఇప్పటి వరకు క్రికెట్ క్రీడా జగత్తులోని అత్యంత ప్రముఖమైన క్రీడాకారులలో ఒకరు సచిన్ టెండుల్కర్..

2010 ఫిబ్రవరి 24 న దక్షిణాఫ్రికాతో జరిగిన ఒకరోజు అంతర్జాతీయ మ్యాచ్ లో సచిన్ 200 పరుగులు సాధించిన మొట్ట మొదటి ఆటగాడిగా కొత్త రికార్డు సృష్టించాడు. అలాగే 2010 డిసెంబర్ 19 న దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టులో తన 50వ సెంచరి పూర్తి చేసి టెస్టుల్లో మరే క్రికెటర్ అందుకోని మైలురాయిని అధిరోహించాడు. 2012, మార్చి 16న అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లలో (వన్డేలు, టెస్టులు కలిపి) ఎవరూ సాధించని 100వ సెంచరీతో కొత్తరికార్డు సృష్టించాడు.

# వేసవి కాలంలో తల్లితండ్రులు మీ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి.



గోదావరిఖని వేసవి కాలంలో తల్లిదండ్రులు మీ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి. పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉండాలి. పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ప్రమాదం జరగకుండా ముందస్తుగానే జాగ్రత్తలు పాటించడం మంచిదని గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి తల్లితండ్రులకు సూచించారు.

బుధవారం నుండి పాఠశాలలకు వేసవి సెలవులు సందర్భంగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ హెడ్ మాస్టర్ మల్లేశం గారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థుల తల్లితండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశం లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పాల్గొని ఈ సందర్భంగా తల్లిదండ్రులకు పలు సూచనలు జాగ్రత్తగా తెలియజేయడం జరిగింది. పిల్లలను బావుల్లో, అలాగే చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించకండి..అవసరమైతే ఈత నేర్పించాలి అంటే మీరే స్వయంగా వారికి తోడుగా వెళ్లండి.




మైనర్ పిల్లలకు మోటార్‌సైకిల్ నడపమని వారి చేతికి తాళాలు ఇవ్వకండి. వారికి తాళాలు కనిపించకుండా ఉండేలా జాగ్రత్త తీసుకోండి.

మొబైల్ ఫోన్‌లు, ట్యాబ్‌లు వారి చేతికి ఇవ్వకండి. సోషల్ మీడియా వాడకం వలన ప్రమాదం లో పడే అవకాశం ఉంది. తెలియని వారు పంపిన మెసేజ్ లు, ఫోన్ కాల్స్, లింక్ లు ఓపెన్ చేసి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయే అవకాశం ఉందన్నారు. స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి. చేడు స్నేహితుల వలన చేడు అలవాట్ల కు బానిసలుగా మారి భవిష్యత్తు జీవితాలు నాశనం చేసుకొనే అవకాశం ఉందన్నారు. మధ్యాహ్న సమయంలో ఆరుబయట ఆడుకోవడానికి అనుమతించకండి. ఉదయం మరియు సాయంత్రం వేళల్లో మాత్రమే ఆడుకోవడానికి వారికి అనుమతినివ్వండి.

ఇంట్లో పెద్దలతో వారు ఎక్కువ సమయం గడిపేలా చూడండి. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంప్రదాయాలను నేర్పించాలి. సంప్రదాయ పనులు గురించి వారికి చెప్పాలి. ఇలా పైన పేర్కొన్న జాగ్రత్తలు పాటించినట్లయితే ఈ వేసవి సెలవులు ఇట్టే గడిచిపోతాయి. సంప్రదాయ పనులు చెప్పాలి. పైన పేర్కొన్న జాగ్రత్తలు పాటిస్తే ఈ వేసవి సెలవులు ఇట్టే గడిచిపోతాయి అని సీఐ ఇంద్రసేనారెడ్డి తల్లితండ్రులకు సూచించారు. ఈ సమావేశం లో స్కూల్ టీచర్స్, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# విజయవంతంగా శస్త్ర చికిత్సలు అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి పలు క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వైద్యులను జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. కరీంన గర్ జిల్లా మానకొండూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన 92 ఏళ్ల గొట్టేముక్కల వీర రెడ్డి ఎడమ వైపు తుంటి ఎముక ఫ్రాక్చర్ తో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 12న అడ్మిట్ అయ్యారని, ఎక్కువ వయస్సు, రెండు కిడ్నీ లు సరిగా పని చేయకపోవడం, గుండె పని తీరు సామర్థ్యము సగం మాత్రేమే ఉండటం, కిడ్నీల పనితీరు తక్కువగా ఉండటంతో ఇతని ఇద్దరు కొడుకుల సమ్మతితో క్లినికల్ కార్డిలోజిస్ట్ తో 2 డి ఎకో పరీక్షలు, ఇతర రక్త పరీక్షలు నిర్వహించి డా కే. శ్రీనివాస్ రెడ్డి, డా. కృష్ణవేణి, డా. భవాని, డా. రామం, డా. కె. శ్రీధర్, సూపరింటెండెంట్ పర్యవేక్షణలో 22న శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. అలాగే సుల్తానాబాద్ పట్టణంలోని దుర్గా నగర్ కు చెందిన 32 ఏళ్ల ఆసియా తబస్సుము షైక్ తీవ్రమైన కడుపు నొప్పితో ప్రైవేట్ ఆసుపత్రిలో సంప్రదించగా కడుపులో గర్భ సంచి పక్కన వున్నా ట్యూబ్ లో గర్భము ఏర్పడిందని చెప్పారని, తరువాత అది పగిలిపోయి తీవ్ర రక్త శ్రావముతో పెద్దపల్లి మాత శిశు ఆసుపత్రిలో సంప్రదించారు. డ్యూటీలో ఉన్న డాక్టర్లు ప్రియాంక, రామం, శ్రీధర్, సూపరింటెండెంట్ సకాలంలో స్పందించి సదరు మహిళాకు అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించి పేషెంట్ కి కౌన్సెలింగ్ ఇచ్చి, రక్తాన్ని ఏర్పాటు చేసి 22 న క్రిటికల్ శస్త్ర చికిత్స నిర్వహించి మహిళా ప్రాణాలు కాపాడారని తెలిపారు. క్లిష్టమైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందానికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో, ఎం సి హెచ్ లో ఆధునిక వైద్యం అందుబా టులోకి వచ్చిందన్నారు. ప్రతి గర్భిణీకి 2డి ఈకో తో పాటుగా ప్రతి ఆర్గాన్ ని పరీక్షించే టిఫా స్కాన్లను అందుబాటులో కి తీసుకు వచ్చామని, కష్టతర మైన శస్త్ర చికిత్సలను సైతం విజయవంతంగా నిర్వహిస్తు న్నామని, దీనిని ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఉగ్రవాద దాడిలో మృతులకు జనసేన ఆధ్వర్యంలో మూడు రోజులపాటు సంతాప దినాలు

## జనసేన కార్యాలయాలపై పార్టీ జెండా అవనతం





జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఈ దుశ్చర్యను ఖండించి, మృతులకు సంతాపం తెలియచేశారు. జనసేన పార్టీ పక్షాన మృతులకు సంతాపం తెలియచేస్తూ మూడు రోజులపాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని శ్రీ పవన్ కల్యాణ్ గారు దిశానిర్దేశం చేశారు. బుధవారం ఉదయం అన్ని పార్టీ కార్యాలయాలపై పార్టీ జెండాను అవనతం చేస్తూ సగం వరకూ దించి ఉంచాలని స్పష్టం చేశారు. సాయంత్రం కూడళ్లలో కొవ్వొత్తులు వెలిగించాలని, శుక్రవారం సాయంత్రం రాష్ట్రవ్యాప్తంగా మానవ హారాలు నిర్వహించి ఉగ్రవాద దాడిని ఖండించాలని తెలియచేశారు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారం**
**-ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారి ఏర్పాటుకు చర్యలు**
**-మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక**
**-మంథని మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

# భూ భారతి చట్టం పై ప్రజలకున్న సందేహాల నివృత్తికి కృషి

మంథనిభూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం పై రైతులకు ప్రజలకు ఉన్న సందేహాలను పూర్తిస్థాయిలో నీ వృత్తి చేస్తున్నామని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం మంథని మండలంలోని నాగారం గ్రామంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.

భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.

అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చుని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు.

రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు.

పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం తనకా బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని, స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్టం సమర్పించాలని అన్నారు.

వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు లోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు



ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు.

భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని లేకుంటే గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూమి హక్కు కలిగిన రైతులందరికీ 300 రూపాయల ఫీజు తో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ , మంథని తహసిల్దార్ కుమార స్వామి, శశి భూషణ్ కాచే, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు, ఆయిలి ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముసుకుల సురేందర్ రెడ్డి, బూడిద మల్లేష్, సాదుల శ్రీకాంత్, పెంద్రు రమా సురేష్ రెడ్డి,మూల సరోజన రెడ్డి, తోకల మల్లేష్ రైతులు, ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శిక్ష కంటే పునరావాసమే ముఖ్యం



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 23** తప్పటడుగులు వేసే యువతను శిక్షించడము కంటే వారికి పునరావాసము కల్పించడం ముఖ్యమని విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ మరియు పీజి కళాశాలలో బుధవారం కళాశాల యాంటీ డ్రగ్స్ కమిటీ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా. బి.రమేష్ అధ్యక్షతన విద్యార్థులకు పనిష్మెంట్ (శిక్ష) వర్సెస్ రీహబిలిటేషన్ (పునరావాసం) అనే అంశం పై డిబెట్ (చర్చ) కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు రెండు బృందాలుగా ఏర్పడి ఉత్సహంగా చర్చను చేపట్టారు. డ్రగ్స్ సరఫరా చేసేవారిని, డ్రగ్స్ కు బానిసలైనవారిని శిక్షించాలని, డ్రగ్స్ మత్తులో యవత అనేక నేరాలకు పాల్పడుతున్నారని, వారిని చట్ట ప్రకారంగా శిక్షించాలని ఒక వర్గం అభిప్రాయం వ్యక్తం చేయగా,రెండవ వర్గం విద్యార్థులు స్నేహితుల వల్లనో, ఇతరుల వల్లనో క్షణికావేశానికీ గురై డ్రగ్స్ కు బానిసలైనా యువకులను శిక్షించడం వల్ల వారి భవిష్యత్తు దెబ్బతింటుందని వారికి పునరావసం కల్పించి కొత్త జీవితాన్ని కల్పించడమే ఉత్తమమని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.బి. రమేష్,యాంటీ డ్రగ్స్ కమిటీ కో-ఆర్డినేటర్ సి.రాజకుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.రవి,ఎల్.రవిందర్,కిరణ్ కుమార్,సాయి కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందాలి

**లబ్ధిదారులకు ఇసుక ఉచితం.. రవాణా ఛార్జీలు చెల్లించాలి**

**పైలట్ ప్రాజెక్ట్ గ్రామాలు, వార్డుల్లో లక్ష్యం పూర్తి చేయాలి**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో వీడియో కాన్ఫరెన్స్**





**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ -23(ప్రజాబలం ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్ట్ గ్రామాలు, వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి బుధవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని మండలాలు, మున్సిపాలిటీల వారిగా ఇండ్ల నిర్మాణాల పురోగతి పై ఆరా తీశారు. ఎందుకు లక్ష్యం చేరుకోలేదో వివరాలు అడిగి తెలుసుకొని, త్వరగా ఎలా పూర్తి చేయాలో సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలనేది రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఆశయమని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామ, కమిటీలు గుర్తించిన వారితో పాటుగా ఎవరైనా నిరుపేదలు ఉంటే పూర్తి వివరాలు తీసుకొని ఇండ్లు ఇవ్వాలని సూచించారు. గ్రామాలు, వార్డుల్లో గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన గృహాలను ఇందిరమ్మ ఇండ్ల పథకంలో చేర్చవద్దని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వాటిపై తర్వాత నిర్ణయం తీసుకుంటామని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని తెలిపారు. రవాణా ఛార్జీలు మాత్రమే లబ్దిదారు చెల్లించాలని పేర్కొన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక అయిన గ్రామాలు, వార్డుల్లో లక్ష్యం మేరకు నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ మేరకు అధికారులు సమన్వయంతో పని చేసి ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో అధికారులు నిత్యం క్షేత్ర స్థాయిలో పర్యటించి, అర్హులకు ఇండ్ల నిర్మాణాలపై సూచనలు అందించాలని, పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, సర్వే వివరాలు ప్రతి రోజూ సాయంత్రం తమకు పంపించాలని కలెక్టర్ సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్లో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, పీడీ హౌసింగ్ శంకర్, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారిని మర్యాదపూర్వకంగా కలసిన జిల్లా ఎస్పీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా. ఏప్రిల్-23(ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి నీరజను బుధవారం రోజున కోర్ట్ ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా కలిసి పులమొక్క అందజేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ .ఈ సందర్భంగా ఇరువురు అధికారులు పెండింగ్లో ఉన్న కేసుల వివరాలతో పాటుగా ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కరించి నేరస్తులకు శిక్షలు పడే దిశగా కృషి చేయాలని చర్చించుకున్నారు.

# నిజాంపూర్( కే )పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ బహుకరణ**

**విద్యార్థులకు అపార్ కార్డులు**





**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 23(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా/**సదాశివపేట:గురువారం నుండి ప్రభుత్వం పాఠశాలకు వేసవి సెలవులు ప్రకటించడంతో బుధవారం పాఠశాలలకు చివరి పనిదినం కావటంతో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది,ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సదాశివపేట మండలంలోని నిజాంపూర్ (కె) ప్రాథమిక పాఠశాలలో బుధవారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ మీనా అధ్యక్షతన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సమావేశం లో గ్రాడ్యుషన్ డే ను ఘనంగా నిర్వహించారు,సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా సెక్టోరియల్ అధికారి వెంకటేశం హాజరయ్యారు,ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి వెంకటేశం మరియు మండల విద్యాధికారి శంకర్ చేతుల మీదుగా విద్యార్థులకు ఆన్లైన్ ప్రోగ్రెస్ కార్డులు మరియు అపార్ కార్డులు అందజేశారు,తరగతిలో ప్రతిభ కనబర్చిన ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు మెడల్స్ బహుకరించారు,అనంతరం వెంకటేశం మాట్లాడుతూ నిజాంపూర్(కె) పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మరియు ఉపాధ్యాయుల కృషి,తల్లిదండ్రుల సహకారంతో పాఠశాల అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని,పాఠశాలలో చక్కని,ప్రశాంతమైన వాతావరణము కలిగి ఉందని అన్నారు,విద్యార్థులకు అపార్ కార్డ్స్ ను పి.వి.సి రూపంలో ప్రింట్ తీసి ఇవ్వటం సంతోషకరమైన విషయం అన్నారు,ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని అందువల్ల మీ పిల్లలకు నాణ్యమైన ఉచిత విద్య లభిస్తుందని తద్వారా మీ పిల్లలకు బంగారు భవిష్యత్ చేకూరుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పుస్తకాలు,వర్క్ బుక్స్, రెండు జతల యూనిఫామ్స్, నాణ్యమైన మధ్యాహ్న భోజనం,రాగి జావి అందించడం జరుగుతుందని అన్నారు. కావున గ్రామంలోని అందరూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు,మండల విద్యాధికారి శంకర్ మాట్లాడుతూ నిజాంపూర్ (కె) పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో 40 రకాల వినూత్న కార్యక్రమాలు నిర్వహించినందుకు పాఠశాల సిబ్బందిని అభినందించారు. బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించవలసినదిగా తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవలసిన బాధ్యత గ్రామస్తుల మీద ఉందన్నారు,ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో మన పాఠశాలను సిఆర్పి నాగేష్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ ,మండల నోడల్ అధికారి సుధాకర్,మండల విద్యాధికారి శంకర్,జిల్లా మానిటరింగ్ ఆఫీసర్ వెంకటేశం,జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు,సందర్శించారని అందరూ పాఠశాల అభివృద్ధిని అభినందించారని తెలియజేశారు,అంతకుముందు జిల్లా సెక్టోరియల్ అధికారి మరియు మండల విద్యాధికారి పాఠశాల ఆవరణలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో మొక్కను నాటారు.

ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ మీనా, జిల్లా సెక్టోరియల్ అధికారి వెంకటేశం, సదాశివపేట మండల విద్యాధికారి శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, ఉపాధ్యాయులు నవనీత, సునీత, మండల స్ట్రాంగ్ టీచర్ అక్బర్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ విద్యార్థినిని సన్మానించిన ఎమ్మెల్యే



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సదాశివపేట:ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ సాధించిన బొబ్బిలి గ్రామ గ్రామానికి చెందిన విద్యార్థిని ఏ.గాయత్రి ని అభినందించి శాలువాతో సన్మానించి పూల మాలతో సత్కరించి స్వీట్ తినిపించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకొచ్చిన గాయత్రిని ఎమ్మెల్యే అభినందించి వారి తల్లిదండ్రులను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు,కార్యక్రమంలో శివరాజ్ పాటిల్, మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, బొబ్బిలిగామ మాజీ సర్పంచ్ కుమార్, కొండాపూర్ మండలం పార్టీ అధ్యక్షులు విఠల్,గోవర్ధన్ రెడ్డి, విజయ్ కుమార్, హరీష్ ,శ్రీధర్, రాకేష్, నందు,శివాజీ,అనిల్ కుమార్, కృష్ణారెడ్డి,సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడిని ఖండించిన సంగారెడ్డి బార్ అసోసియేషన్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:జమ్ము కాశ్మీర్ లోని పహాల్గాంలో ఉగ్రవాదులు చేసిన దాడిని ఖండిస్తూ బుధవారం నాడు సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి భార్ ఆసోసియేషన్ న్యాయవాదులు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది,ఈ కార్యక్రమంలో పాకిస్తాన్ జెండాను తగలబెట్టారు ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉగ్రవాదులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ భారతీయులందరూ ఏకధాటిపైకి వచ్చి భారతదేశం పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో బార్ ఆసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి గారితో పాటు ప్రధాన కార్యదర్శి మహేష్ మరియు కార్యవర్గ సభ్యులు మంజుల,సుభాష్ చంద్ర, దత్తాత్రి లతోపాటు బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొనడం జరిగింది

# పహాల్గాం ఘటన ఉగ్రవాదులను ఉరి తీయాలి





## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 23:** జమ్ము కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహాల్గాంలో ఉగ్రవాదులు చేసిన దాడిని ఖండిస్తూ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను ఉరి తీయాలని ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ గాండ్ల సంజీవ్ అన్నారు. బుధవారం మార్కెట్ ప్రాంతం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు మందమరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విలేకరులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ మాట్లాడుతూ పర్యాటకులపై జరిగిన కాల్పుల ఘటనలో 30 మంది మృతి చెందడం బాధాకరమన్నారు.

బైసరన్ వ్యాలీ ఎగువ ప్రాంతంలోని పర్యాటక రిసార్టు వద్ద జరిగిన ఈ దాడిలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారని అన్నారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని సైనిక తరహా దుస్తుల్లో వచ్చిన దుండగులు ఈ దాడికి పాల్పడినట్లు తెలిపారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని పక్కా ప్రణాళికతోనే ఈ దాడికి పాల్పడిన వారిని కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించి మళ్లీ ఇలాంటి సంఘటన ఎక్కడ పునరుద్ధరణ జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో బావండ్లపల్లి శ్రీనివాస్, బూర్ల రాజ్ కుమార్, ఉప్పులేటి నరేష్, ఎం.డి సలాముద్దీన్, కుర్రె శ్రీనివాస్, వాసు, విత్తనాల శ్రీనివాస్, సారంగపాణి, మగ్రి దేవేందర్ తదితరులు ఉన్నారు.

# సీనియర్ సివిల్ జడ్జిని సన్మానించిన బార్ కార్యవర్గం




**వేములవాడ – ఏప్రిల్ 24 (ప్రజాబలం దినపత్రిక)**వేములవాడ సీనియర్ సివిల్ కోర్టులో నూతనంగా బాధ్యతలు చేపట్టిన గౌరవ సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ నీ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, తిరుమల గౌడ్, పెంట రాజు, నాగుల సంపత్ కుమార్, కనికరపు శ్రీనివాస్, బొజ్జ మహేందర్, రాజూరి రమేష్, బీమా మహేష్ బాబు, రాజశేఖర్, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, బూర సరిత, నాయిమా నాసారి పాల్గొన్నారు.

# సింగరేణి మహిళా కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు –లోగోను ఆవిష్కరించిన సీఎండీ ఎన్.బలరామ్




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్, ఏప్రిల్ 23** :సింగరేణి సంస్థ కొత్తగూడెంలో తొలి మహిళా కళాశాలను ప్రారంభించి ఈ ఏడాదితో 50 ఏళ్లు పూర్తికావస్తున్న సందర్భంగా సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ రూపొందించిన గోల్డెన్ జూబ్లీ లోగోను సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ బుధవారం హైదరాబాద్ నుండి వర్చువల్ గా ఆవిష్కరించారు.

మహిళా విద్యకు అంకితమై ఐదు దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఈ కళాశాల మరింతగా వృద్ధి చెందాలని, రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ కళాశాలగా ఎదగాలని ఛైర్మన్ ఎన్.బలరామ్ తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ (పి.పి మరియు పా) కె.వెంకటేశ్వర్లు, సి.పి.పి. ఎ.మనోహర్ కొత్తగూడెం నుండి సింగరేణి విద్యాసంస్థల కార్యదర్శి గుండా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. 1975 వ సంవత్సరంలో సింగరేణి సంస్థ మహిళా విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ పూర్తి మారుమూల, గిరిజన ప్రాంతమైన కొత్తగూడెంలో సింగరేణి మహిళా కళాశాలను ప్రారంభించడం జరిగింది. ఈ కళాశాలలో సింగరేణి కార్మికుల అధికారుల పిల్లలే కాక సమీప పట్టణాల గ్రామాలకు చెందిన వారు కూడా ఈ కళాశాలలో చదివిన అనేకమంది డాక్టర్లుగా, ప్రొఫెసర్లుగా, ఉద్యోగులుగా స్థిరపడ్డారు.

నాటినుండి ఈ కళాశాల అంచెలంచెలుగా ఎదుగుతూ డిగ్రీ కళాశాలగా, పీజీ కళాశాలగా కూడా ఎదిగింది. తొలుత ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న ఈ కళాశాల ఇప్పుడు కాకతీయ యూనివర్సిటీకి అనుబంధ కళాశాలగా ఉంది. సుమారు 2000 మంది ఈ కళాశాలలో చదువుతున్నారు. హాస్టల్ వసతి, క్రీడా మైదానాలు, మంచి ప్రయోగశాలలు, ఆడిటోరియం వంటి అత్యుత్తమ సౌకర్యాలు ఇక్కడ ఉన్నాయి. ఈ కళాశాల కాకతీయ యూనివర్సిటీ స్థాయిలో చదువులోనూ, క్రీడల్లోనూ అగ్రస్థానంలో నిలుస్తూ వస్తోంది. గోల్డెన్ జూబ్లీ సంవత్సరం సందర్భంగా ఏడాది పొడుగునా పలు రకాల కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# వేములవాడలో తెలంగాణ గిరిజన బాలికల గురుకుల విద్యార్థులకు ఇంపాక్ట్ ఆధ్వర్యంలో ఉచిత మోటివేషన్ తరగతులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినిలకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ( ఐ సి ఐ ) రీజినల్ ప్రెసిడెంట్ కూతాడి తిరుపతి ఉచిత మోటివేషనల్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుతాడి తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులకు ఇంటికి వెళ్తున్నారు, సెలవులు 50 రోజులు ఉన్నాయి కాబట్టి విద్యార్థుల యొక్క ఆలోచన విధానం ఒక్కొక్కరిలో ఒక్కోరకంగా ఉంటుంది కాబట్టి ఈ సెలవుల సమయంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, విద్యార్థులు ఏ విషయాలు ఎక్కువగా ఆలోచిస్తారో, అదే పనులు చేస్తారని దానికి సంబంధించిన విషయాలు ఎక్కువగా తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తారని అన్నారు. ఎప్పుడైతే ఒక సరియైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని తమకు ఉన్న సమయాన్ని సరిగ్గా వినియోగించుకుంటే అప్పుడు విజయానికి దగ్గర అవుతారని అన్నారు. విద్యార్థులు సాధించలేనిది అంటూ ఏమీ ఉండదన్నారు. ప్రస్తుత పరిస్థితులలో చాలామంది తమకు ఉన్న సమయాన్ని వారికి అవసరం ఉన్న దానికోసం కాకుండా వారికి ఎలాంటి సంబంధం లేని దానికోసం సమయం వృధా చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు చదివిన విషయాలను మర్చిపోకుండా సెలవుల తర్వాత కొత్త తరగతిలోకి అడుగు పెడతారు కాబట్టి ఈ సెలవుల సమయంలో కొత్త విషయాలు నేర్చుకోవాలన్నారు. ఆరోగ్యం బాగా చూసుకోవాలన్నారు. పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలి అన్నారు. ఐసిఐ రీజినల్ డైరెక్టర్ ఆవుల సుధాకర్ మాట్లాడుతూ సెలవుల సమయంలో తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండాలని అమ్మకు ఎప్పుడు సహాయం చేస్తూ ఉండాలి అన్నారు. బంధువులు, పెద్దలు మెచ్చుకునేలా తయారవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రతిభ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు హాజరై ఐసిఐ రీజినల్ ప్రెసిడెంట్ కూతాడి తిరుపతిని, రీజినల్ డైరెక్టర్ ఆవుల సుధాకర్ ని సన్మానించి సత్కరించారు.

# ఎమ్మెల్యే పదవీ అడ్డుపెట్టుకుని అరాచకాలకు పాల్పడుతున్న కౌశిక్ రెడ్డి.

**రావణసురిడి లాంటి కౌశిక్ రెడ్డిని రాముడి పేరు పెట్టుకున్న కేటీఆర్ ప్రోత్సహిస్తున్నారా?.**

**ఎమ్మెల్యే పదవిని అడ్డుపెట్టుకుని గ్రానైట్ వ్యాపారిని బెదిరించిన కౌశిక్ రెడ్డి.**

**వ్యాపారి డబ్బులు విషయంలో కౌశిక్ రెడ్డి పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ప్రణవ్.**



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 23** ప్రజల చేత,ప్రజల కొరకు ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు సభ్య సమాజంలో ప్రజలకు అవసరమయ్యే పనులు చేయాలి కానీ పదవిని అడ్డుపెట్టుకొని వ్యాపారస్తులను,ఇతర వర్గాలను బెదిరించి డబ్బులు వసూలు చేయడం సరైన పద్ధతి కాదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ అన్నారు. బుధవారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కమలాపూర్ మండలం వంగపల్లి–గుండేడ్ గ్రామ సరిహద్దులో ఉన్నటువంటి గ్రానైట్ వ్యాపారి కట్టా మనోజ్ రెడ్డి దగ్గర హుజురాబాద్ ఎమ్మెల్యే డబ్బులు వసూలు చేశాడని సాక్షాత్తు వాళ్ళ భార్య రమాదేవి సుబేదారి పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వడం,అదీ ఒక ఎమ్మెల్యే స్థాయిలో ప్రతినిధిపై మహిళ దరఖాస్తు ఇవ్వడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని,కౌశిక్ రెడ్డి చర్యలవల్ల ఇప్పటికే హుజురాబాద్ పరువు దిగజారుతుందని ఇలాంటి చర్యల ద్వారా మరింత దిగజార్చుతున్నాడని వారు అన్నారు. గతంలో కూడా అనేకమందిని బెదిరించి ఇబ్బందులకు గురిచేసాడని ఇలాంటి ఎమ్మెల్యేలు ఎందుకు గెలిపించుకున్నామని హుజురాబాద్ ప్రజలు అంతర్మదనంలో పడ్డారని అన్నారు. హైదరాబాద్ లో నీతి మాటలు చెప్పే కేటిఆర్ మీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేస్తున్న అరాచకాలపై మీ వైఖరేంటో తెలియజేయాలని,ఇప్పటికిప్పుడు ఎమ్మెల్యే ఎలక్షన్ జరిపితే కౌశిక్ రెడ్డికి డిపాజిట్ కూడా రాదని అన్నారు. 10 మంది ఎమ్మెల్యేల విషయంలో ఉప ఎన్నికలు వస్తాయని కేటీఆర్ పదే,పదే చెప్పడం కాదనీ కౌశిక్ రెడ్డి రాజీనామా చేస్తే ఆరు నెలల్లో ఉప ఎన్నికలు వస్తాయని,అప్పుడు మీరో,మేమో ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామని ప్రణవ్ అన్నారు. కౌశిక్ రెడ్డి అరాచకాలు ఇంకెన్ని బయటపడతాయో అని ప్రజలు చర్చింటుకుంటున్నారని, కౌశిక్ రెడ్డి భాదితులు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని అన్నారు. ఎమ్మెల్సీగా హుజురాబాద్ కు ఏం నిధులు తీసుకొచ్చావని అడిగితే ఇప్పటివరకు సమాధానం లేదని,ఉప ఎన్నికల సమయంలో ఎలాంటి పనులు చేశారో అందరికీ తెలిసిందే అని, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా కౌశిక్ రెడ్డి విఫలమయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, కమలాపూర్ మార్కెట్ చైర్మెన్ ఝాన్సీ–రవీందర్, హుజురాబాద్ మార్కెట్ చైర్మెన్ రాజేశ్వరి–స్వామి రెడ్డి, హుజురాబాద్ పట్టణ,మండల అధ్యక్షులు తిరుపతి, కిరణ్, హనుమాన్ దేవాలయ చైర్మెన్ శంకర్,హుజురాబాద్ మండల,పట్టణ మహిళా అధ్యక్షురాలు పుష్పలత, రాధ, నాగమణి,వంశీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉగ్రదాడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి..

జమ్మూ కాశ్మీర్ లోని పాహెల్గాం ఉగ్రదాడిలో మరణించిన 26 మంది కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్. దేశంలో ఉగ్రవాదాన్ని అణిచివేయాలని,పార్టీలకతీతంగా ఒక్కటిగా పోరాడి ఉగ్రవాద సంస్థల నివారణకు కృషి చేయాలని కోరారు. ఉగ్రదాడుల విషయంలో కేంద్రం కఠినంగా ఉండాలని,ఇలాంటివి జరగకుండా మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.

# దళారుల నమ్మి రైతు సోదరులు మోసపోవద్దు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 23** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సోదరులు ఆరు కాలం పండించిన పంటలను దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కేంద్రంలో మంచిగా ఆరబెట్టి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మంగ అశోక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గెటి కుమారస్వామి తొర్నె సంతోష్ మద్రి శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ నాయకులు రామిడి సూర్యతేజారెడ్డి మడిపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు తంగేళ్ల పరుశురాములు సీఏలు బొనగాని ప్రియాంక పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వాళ్ళ ఆత్మకు శాంతి చేకూరాలి రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి




జమ్మూ కాశ్మీర్ పహాల్గామ్ లోని పర్యటకుల బృందాన్ని లక్ష్యంగా చేసుకొని వారిపై జరిగిన భయంకరమైన ఉగ్రదాడిని ఖండిస్తూ...

ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వాళ్ళ ఆత్మకు శాంతి చేకూరాలని

నేడు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో...

హిమాయత్ నగర్ లీబర్టీ చౌరస్తా నుండి బషీర్బాగ్ అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి,

ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించడం జరిగింది...

అనంతరం జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ...


పలు ప్రాంతాల నుండి కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిని ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని విచారం వ్యక్తం చేస్తూ..ఉగ్రవాదుల చర్యను ఖండించారు...

ఈ దాడి మోడీ ప్రభుత్వం మరియు వారి నిఘా సంస్థల యొక్క ఘోరమైన వైఫల్యాన్ని స్పష్టంగా తెలియజేస్తుందన్నారు

మోడీ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తిచూపుతూ ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయక బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు...

# ఇంటర్ ఫస్టియర్ లో స్టేట్ రెండోవ ర్యాంకు సాధించిన మూడపల్లి గ్రామ విద్యార్థి





TG ఇంటర్ పరీక్షా ఫలితాలు 2025

Hall Ticket : 2535103546
Name : ILLANTHAKUNTAMANICHANDRA
Total : 467 ( PASS / A )

| | SUBJECT | 1st Year | |
|---|---|---|---|
| 1 | ENGLISH | 78 | P |
| 2 | SANSKRIT | 99 | P |
| 3 | MATHEMATICSIA | 75 | P |
| 4 | MATHEMATICSIB | 75 | P |
| 5 | PHYSICS | 60 | P |
| 6 | CHEMISTRY | 60 | P |
| 7 | ENGLISHPRACTICALS | 20 | P |

| | |
|---|---|
| TotalMarks In Figures | 467 |
| In Words | *Four**Hundred**and**Sixty**Seven* |
| Date | 22-04-2025 |

PASSED

Disclaimer: Way2newsDoes Not Vouch For The AuthenticityAndNot ResponsibleFor AnyInadvertantError.

**చందుర్తి – ఏప్రిల్ 22 (ప్రజాబలం దినపత్రిక)** చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన ఇల్లంతకుంట నాగరాజు మమతల కుమారుడు అయిన ఇల్లంతకుంట మని చంద్ర ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో స్టేట్ రెండో ర్యాంకు 467/470 మార్కులు సాధించాడు కరీంనగర్ లోని ఆల్ఫోర్స్ ఇంటర్ మొదటి సంవత్సరం లో మార్కులు సాధించినందుకు మనీ చంద్రని అతని తల్లిదండ్రులను మూడపల్లి గ్రామ ప్రజలు అభినందించారు.

## మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని పై సిఐడి ఫోర్జరీ కేసు నమోదు. భారత పౌరసత్వ వివాదంలో మాజీ ఎమ్మెల్యే కు మరో ఎదురు దెబ్బ.





**వేములవాడ టౌన్, ( ప్రజా బలం),** వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు ( బి ఆర్ ఎస్ ) పై తెలంగాణ సిఐడి ఫోర్జరీ కేసు నమోదు చేసింది. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు అయింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు చెందిన చెన్నమనేని రమేష్ బాబు పై వివిధ చట్టాల కింద సిఐడి ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ మేరకు సిఐడి డైరెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు కేసు దర్యాప్తు ప్రారంభించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ కేసులో భారత శిక్షాస్మృతి ( ఐపీసీ ) సెక్షన్465( ఫోర్జరీ ),468( దొంగ పత్రాలు తయారు చేసే మోసం చేయడం ),471( దొంగ పత్రాలను అసలైనవిగా ఉపయోగించడం ), కింద కేసు నమోదు అయింది. అలాగే పాస్ పోర్ట్ చట్టం –1967 లోని సెక్షన్ 12, విదేశీయుల చట్టం –1946 సెక్షన్14, పౌరసత్వ చట్టం–1955 సెక్షన్ 17 కింద చెన్నమనేని రమేష్ పై ఆరోపణలు మోపబడ్డాయి. చెన్నమనేని రమేష్ బాబు జర్మనీ పౌరసత్వం ఉండి, పలుమార్లు బెర్లిన్ కు ప్రయాణాలు చేసిన విషయాలను తన ఫిర్యాదులు ఆది శ్రీనివాస్ వివరించారు. ఈ క్రమంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను మోసం చేయడమే కాకుండా వేములవాడ నియోజకవర్గ ఓటర్లను కూడా మోసం చేశారని ఆయన ఆరోపించారు. చెన్నమనేని రమేష్ బాబు చట్ట ప్రకారం శిక్షర్హుడు . ఆయనపై ఫిర్యాదు చేయడానికి ముందు హైకోర్టు తీర్పు ప్రతిని పొందడం, న్యాయ నిపుణులతో చర్చించడం జరిగింది. అని ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.

చెన్నమనేని రమేష్ బాబు వేములవాడ నియోజకవర్గ ప్రజలకు ఫోర్జరీ పత్రాలతో వేములవాడ నియోజకవర్గ ఓటర్లను మోసం చేసి నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి, నియోజకవర్గ ప్రజలను, అత్యున్నతమైన న్యాయస్థానాలను మోసం చేసినందుకు వేములవాడ ప్రజలకు రాజన్న ఆలయం ముందు చెన్నమనేని రమేష్ బాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# పందేన్వాగు వల్ల దోమల బెడద కంపు వాసన



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 23 ఏప్రియల్ 2025** మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట శ్రీరామ్ నగర్ సెక్రటేరియట్ కాలనీలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు వెల్లుబుచ్చిన ప్రధాన సమస్యలు: పందెంవాగు నాలా చెత్తా చెదారం మూలానా మురికి నీటి పారుదల సక్రమంగా లేకపోవడంతో, పరిశుభ్రత పూర్తిగా కరువై నీరు నిలువ ఉండడం వలన భరించలేని కంపు వాసనతో పాటు దోమల బెడదతో బాధపడుతున్నారని తెలిపారు. పందేన్వాగు పక్కనే పార్కుకు నిర్దేశించిన ప్రాంతమంతా చెత్తా చెదారంతో నిండిపోయింది. ఒక ప్రక్క ప్రభుత్వ స్థలాలు లేవని చెబుతూనే ఉన్న ప్రభుత్వ స్థలాలను కాపాడుకోవడంలో మునిసిపల్ అధికారులు విఫలమవుతున్నారు. పందెం వాగు పరివాహక ప్రాంతమంతా అన్యాక్రాంతమవుతున్నది. కావున మున్సిపల్ మరియు రెవెన్యూ అధికారులు సత్వరమే స్పందించి ప్రభుత్వ స్థలాలను కాపాడాలి. వీధి శు నకాలు ఎక్కువగా ఉన్న కారణంగా వీటికి వ్యాక్సినేషన్ మరియు పునరుత్పత్తి జరగకుండా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. కొత్తగా రోడ్డు వేసిన ప్రాంతంలో కనీస సాంకేతిక పద్ధతులు అవలంబించని కారణంగా డ్రైనేజ్ మ్యాన్ హెూల్స్ గుంతలుగా ఏర్పడడం జరిగింది. వీధి దీపాలు తరచూ పాడై పోతున్నాయని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఇంటి పన్ను వసూలు చేసేటప్పుడు ముక్కు పిండి



జి.హెచ్.ఎం.సి కన్నా మూడింతలు ఎక్కువ వసూలు చేస్తు ప్రజా సౌకర్యాలకు వచ్చేటప్పటికి జవాబుదారితనం కొరవడిందని పలువురు తెలియజేశారు. పై అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, అందె లక్ష్మణ్ రావు, బుద్ధోలు బాబు, మల్యాద్రి నాయుడు, ఉపేంద్రనాథ్ రెడ్డి, బిట్లుగా రాజు, శ్రీనివాస్ చారి, సంఘం శ్రీకాంత్, కిరణ్ యాలాల, జై రామ్, సుమనళిని, రమణ మూర్తి తది తరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ యువ నాయకుడు భాను చందర్ ఆద్వర్యంలో గత మార్చి నెల 21 న జలమండలి అధికారులను కలసి మణికొండ క్వార్టర్స్ లొ ఎన్నో ఏళ్ల క్రితం వేసిన 4 ఇంచిల పైప్ లైన్ ద్వారా త్రాగు నీటి సరఫరా అవుతున్నదని, జనాభా పెరుగుదలకు అనుకూలముగా మంచి నీరు అందించాలని కనుక 4 ఇంచిల లైన్ మార్చి కనీసం 6 ఇంచిల లైన్ వేయాలని విన్నవించుకోవడం జరిగినను స్పందన లేనందున తిరిగి 16 ఏప్రియల్ రోజున మళ్లీ ఒకసారి స్థానిక నాయకులు జి.శ్రీనివాస్, రాజు, దుర్గేశ్, శ్రీనివాస్, చారి, రాయప్ప, చిన్నాలతో పాటు ఇతర బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు అందరూ మేనేజర్ రామకృష్ణను కలసి వినతి పత్రం సమర్పించడం జరిగినది, పర్యవసానముగా అట్టి అధికారి నిన్న మంగళవారం రోజున స్వయముగా విచేసి పరిస్థితులు అవగాహన చేసుకుని 6 ఇంచిల నీటి పైప్ లైన్ వేయడానికి అనుకూలముగా అంచనాలను పై అధికారులకు తెలియ పరుస్తానని తెలిపారు అట్టి సమయంలో భాను చందర్ తో పాటు మోహన కృష్ణ, రాజు, దుర్గేశ్, శ్రీనివాస్, రవి, రామ్ తది తరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్టి విషయంలో సహకరించిన అధికారులకు, స్థానికులకు, బి.ఆర్.ఎస్ పార్టీ మిత్రులకు అందరికీ భాను చందర్ హృదయ పూర్వక ధన్యవాదములు తెలియ పరచినాడు.

# ఇంట్లో పైపుకు ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**అందోల్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజబలం )** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి పుల్కల్

మండలంలోని చౌటకూర్ గ్రామ పరిధిలో గల న్యూ వన్నపురం గ్రామానికి చెందిన, వడ్డే రాఘవ, తండ్రి శ్రీనివాస్, వయసు 33 సంవత్సరాలు వృత్తి తాపీ మేస్త్రి, అను వ్యక్తి 21 ఏప్రిల్ 2025 నాడు, రాత్రి అందాజా 8 గంటలకు, తాను నివసిస్తున్న తన ఇంట్లోకి వెళ్లి తలుపులు పెట్టుకున్నాడు, ఈరోజు ఉదయం ఏడు గంటలకు అనగా ఏప్రిల్ 22, 2025 నాడు, మృతుని రాఘవ మామ అయిన వెంకయ్య వెళ్లి చూడగా, తలుపు తీయనందున, ఎంతసేపు పిలిచినప్పటికీ లోపల నుండి ఎటువంటి శబ్దం రానందున, తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా, రాఘవ ఇంట్లో పైపులకు ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడని రాఘవకు గత నాలుగు నెలల క్రితం తన భార్య అయిన దుర్గమ్మ చనిపోయినప్పటి నుంచి జీవితంపై విరక్తి చెంది మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్నాడని పై విషయంపై వడ్డే వెంకయ్య తండ్రి అన్నమయ్య వయసు 50 సంవత్సరాలు కులం వడ్డెర వృత్తి కూలి,గ్రామం ఓన్నాపురం, చౌటకూరు మండలం గారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని పుల్కల్ పోలీసులు తెలిపారు...

## పెద్దరెడ్డిపేటలోవైభవంగా తుల్జాభవాని జాతర ఉత్సవాలు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 23( ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా, ఆందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ మండల పరిధిలో గల పెద్దరెడ్డి పేట గ్రామంలో వెలసిన తుల్జా భవాని మాత 32వ వార్షికోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగాప్రారంభమయ్యాయి, భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లిగా అలరారుతున్న తుల్జాభవాని మాత ఉత్సవాలు, ఆలయ పూజారి నరసమాంబ మాత ఆధ్వర్యంలో ఉదయం నుండి వేద బ్రాహ్మణులచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసేహెూమం నిర్వహించారు, 250 మంది మహిళలు రాగి కళాశాలతో మంజీరా నది నుండి ఊరేగింపుగా నీరు తీసుకువచ్చి , అమ్మవారికి జలాభిషేకం చేశారు, అమ్మవారికి జలాభిషేకం చేయడానికి రాగి కళాశాలను సదాశివపేటకు చెందిన, సిందికేరి సతీష్ కుమార్, దంపతులు, అందజేశారు, ఈ ఉత్సవాలు నాలుగు రోజుల పాటు నిర్వహిస్తారు, సోమవారం 250 మంది మహిళలతో మంజీరా నది నుండి జలాలను తీసుకొచ్చి అమ్మవారికి అభిషేకం చేయడం, మంగళవారం దేవత హెూమం,పూర్ణాహుతి, లక్ష దీపారాధన, ఉంటుంది, బుధవారం, కుంకుమార్చన, పుష్పార్చన, బండ్ల బోనాల కార్యక్రమం నిర్వహిస్తారు, చివరి రోజు గురువారం, సత్యనారాయణ వ్రతం, అమ్మవారి కళ్యాణం, అన్నదానం ఉంటుందని, ఈ ఉత్సవాలకు హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కర్ణాటక రాష్ట్రం నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, ఆలయ నిర్వాహకులు తెలిపారు...

## ఉగ్ర దాడులకు నిరసనగా బిజెపి రాస్తారోకో ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం

**పెద్దపల్లి ప్రతినిధి :** జమ్మూకాశ్మీర్ ని ఆనంతనాగ్ జిల్లాలో హిందువులపై జరిగిన ఉగ్రదాడులకు నిరసనగా బీజేపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ సూచనల మేరకు పెద్దపల్లి పట్టణ, రూరల్ మండల శాఖల ఆధ్వర్యంలో పెద్దపల్లి కమాన్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి ఉగ్రవాదుల దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్థానికంగా ఉగ్రవాదులకు మద్దతు ఇస్తున్న ప్రతి ఒక్కరిని బహిరంగంగా ఉరి తీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్, తంగేడ రాజేశ్వర్ రావు, శిలారపు పర్వతాలు, పొల్సాని సంపత్ రావు, మేకల శ్రీనివాస్, వొల్లే తిరుపతి, కావేటి రాజగోపాల్, ఈర్ల శంకర్, రాజన్న పటేల్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్, గుడ్ల సతీష్, పడాల శ్రీధర్, పూదరి హరీష్, పూరేళ్ల రాజేశం, చొప్పరి కృష్ణ, మధుకర్, కుక్క అంజి, శివ సాయి, బద్రి దేవేందర్ పటేల్, చెలుకల లింగయ్య, మేకల రాజు, జె.సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కులమతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడితే కఠిన చర్యలు

### జోగిపేట సీఐ అనిల్ కుమార్




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్23, ( ప్రజాబల )** సంగారెడ్డి జిల్లా, జోగిపేట సర్కిల్ పరిధిలో ఎక్కడైనా కుల మతాల విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన పోస్టులు పెట్టిన, కఠిన చర్యలు తప్పవని జోగిపేట సిఐ అనిల్ కుమార్ హెచ్చరించారు, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు, ఈ మధ్యకాలంలో వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు వస్తున్న సందర్భంగా సీఐ అనిల్ కుమార్ ఒక ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ, సోషల్ మీడియాపై పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టిందని, రెండు వర్గాలు గాని,గ్రూపుల మధ్య గాని, కుల మతాల మధ్య గాని, ఇతరుల మనోభావాలు దెబ్బ తినే విధంగా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెట్టిన, ఫార్వార్డ్ మెసేజ్లు చేసిన ఉపేక్షించేది లేదని, ఎంతటి వారి కైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు విమర్శించరాదని, మరొకరు గౌరవించినప్పుడే మతసామరాష్ట్యం నెలకొంటుందని కులమతాలకు అతీతంగా వచ్చే పండుగలను జరుపుకోవాలని అన్నారు విద్యార్థి దశలో పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు అవుతూ ఉంటే ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులు అవుతారన్నా విషయ యువతీ యువకులు దీన్ని దృష్టిలో పెట్టుకుని నడుచుకోవాలని అన్నారు..

## భూ లిటిగేషన్ సమస్యలు భూభారతిలో పరిష్కారం

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 23:** ఎంతోమంది మేధావులు నిపుణులు అనుభవజ్ఞులు లీగల్ ఎక్స్పర్ట్స్ ఎన్నో విధాలుగా ఆలోచించి ప్రజలకు రైతులకు మేలు జరగాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ భూభారతి చట్టాన్ని రూపకల్పన చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు.
బుధవారం మేడిపల్లి మండలం లోని పిర్జాదిగూడ గ్రామంలోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ గౌతమ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా రైతుల సందేహాలను నివృత్తి పరుస్తూ తెలిసి తెలియక జరిగిన తప్పులను సవరించే ఆప్షన్ ఈ భూభారతిలో ఉందని ఆర్డీవో కు అధికారాలు ఈ చట్టంలో కల్పించడం జరిగిందన్నారు రైతులెవరు ఆందోళన చెందవద్దని వారి సమస్యలను ఈ భూభారతిలో పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు భూ లిటిగేషన్ సమస్యలను కూడా భూభారతిలో పరిష్కరించే అవకాశం ఉందన్నారు భూ సరిహద్దులు పారదర్శకంగా జరిగేలా బుధార్ కూడా ఈ భూభారతిలో ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు ఒకే సమయంలో రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ చేసే విధంగా ఆప్షన్ ఉందన్నారు విరాసత్ మెడిటేషన్ చేయాలంటే తప్పకుండా సంబంధికులకు నోటీసులు జారీ చేసి పరిశీలించిన అనంతరం చేస్తామన్నారు ప్రతి సమస్యకు రైతులు అప్పీల్ చేసుకునే అవకాశం ఈ భూభారతి చట్టం లో ఉందని కలెక్టర్ తెలిపారు.
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ అధికారుల పై బాధ్యత మరింత పెరిగిందన్నారు. ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని, ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు మరియు 18 నిబంధనలున్నాయని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టరు తెలిపారు.

## ఇంటర్ పరీక్షలో ఫెయిల్ అయినందుకు మనస్థాపంతో విద్యార్థిని ఆత్మహత్య



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 23 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలోని గోదావరిరోడ్డుకు చెందిన ఇంటర్ విద్యార్థిని పందిరి అశ్విత (17) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్నట్లు ఎస్సై సురేష్ బుధవారం తెలిపారు.అయన తెలిపిన వివరాల ప్రకారం... మృతురాలు పట్టణంలోని వాగేశ్వర జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోందని,మంగళవారం విడుదల చేసిన పరీక్ష ఫలితాల్లో మృతురాలు ఇంగ్లీషు ప్రాక్టికల్స్ లో ఫెయిల్ అయినందున మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకుందన్నారు. మృతురాలి తండ్రి పందిరి భూమయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## రాజన్న సేవలో జిల్లా ప్రిన్సిపల్ జడ్జి పి. నీరజ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** బుధవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్జి పి. నీ రజకు, వేములవాడ సబ్ కోర్టు జడ్జి అజయ్, జూనియర్ సివిల్ జడ్జి జ్యోతి కిరణ్మయి, వేములవాడ రాజన్న ఆలయ ఈవో కె. వినోద్ రెడ్డి పూల మొక్క అందించి స్వాగతం పలికారు.
అనంతరం ఆలయ సాంప్రదాయ ప్రకారం అర్చక స్వాములు జిల్లా జడ్జికి పూర్ణకుంభ స్వాగతం పలికారు.
స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు జడ్జికి వేదోక్త ఆశీర్వచనం గావించి స్వామి వారి లడ్డు ప్రసాదం అందజేయడం జరిగింది.

## మర్రిపల్లి పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులకు ఏ ఏ పీ ఎస్ సి చైర్ పర్సన్ మారం హరీష్ మరియు ప్రధానోపాధ్యాయులు సుభాష్ రెడ్డి, వందన ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ కిషన్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీకాంత్ రావు, హాజరై ప్రభుత్వ పాఠశాల గురించి చక్కగా వివరించడం జరిగింది. అలాగే మర్రిపల్లి సెక్రటరీ వినోద్, ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, వసంత, రజని, భవాని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## చలో వరంగల్ సభకు గ్రామీణ ప్రాంతాల నుండి గులాబీ దండు కదలాలి.

### మన బలం చూపించే సమయం ఆసన్నమైంది.


### వేములవాడ రూరల్ మండల నాయకులతో కేసీఆర్ సభ పోస్టర్ ఆవిష్కరించిన చల్మెడ .



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ఈనెల 27వ తేదీ ఆదివారం నాడు చలో వరంగల్ ఎల్కతుర్తి ఎక్స్ రోడ్ వద్ద కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో వేములవాడ రూరల్ మండల కేంద్రంలోని కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా రావాలని, వేములవాడ బి ఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బి ఆర్ ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా పార్టీ రజతోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని, బహిరంగ సభ వేదిక ద్వారా కేసీఆర్ ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. అనంతరం చల్మెడ, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డిలు, నాయకులతో కలిసి బహిరంగ సభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు గోస్కుల రవి, సీనియర్ నాయకులు, మండల ప్రజా ప్రతినిధులు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## 10 కోట్లతో అగ్రహారం కాలేజీకి బాలికల హాస్టల్ మంజూరు.

**నెరవేరిన నా చిరకాల బాలికల స్వప్నం.**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో కదలిక.**
**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో హాస్టల్ మంజూరు.**
**హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థినిలు.**



Computer No: 798656 File No: RUSA-USHA/4/2025-O/o PO-RUSA

Proceedings of the Commissioner of Collegiate Education & State Project Director, RUSA
Present : Smt. A. Sridevasena, IAS

Sub: PM-USHA - Sanction of District Girls' Hostel for Sircilla at Agraharam – Government Degree College Sircilla, (DNO) Rajanna Sircilla District authorized to oversee the Project implementation - Permission and Administrative Sanction Accorded for Rs.10,00,03,418/- (Rupees Ten Crores Three Thousand Four Hundred Eighteen only) towards construction of District Girls Hostel and for procurement of equipment – Orders Issued – Regarding.

Ref: 1. Minutes dated 20.12.2024 of the 3rd PAB of PM-USHA

2. Detailed Project Report submitted by the Principal, Government Degree College, Sircilla, Rajanna Sircilla District..

***

Vide reference 1st cited, it is to submit that the Centrally Sponsored Scheme RUSA has been renamed as PM-USHA (Pradhan Mantri Uchchatar Shiksha Abhiyan) and proposals under various components were submitted to the Ministry of Education. Accordingly, Minutes of 3rd PAB dated 20.12.2024 of PM-USHA, 02 District Hostels of Rs.10.00 Crores each under Gender Inclusion & Equity Initiatives in the sharing pattern of 60 : 40 Central and State Share respectively.

In this regard, vide reference 2nd cited, Detailed Project Report submitted by the Principal, Government Degree College, Sircilla with a request to accord Administrative Sanction for towards Construction of Hostel Building & Equipment total aggregating to Rs.10,00,03,418/- the details of equipment are given hereunder:

| Sl. No. | Description of items under Construction / Renovation / Equipment / Soft component | Amount |
|---|---|---|
| 01 | Construction of Hostel Building | 9,20,00,000.00 |
| 02 | Equipment | 80,03,418.00 |
| | Grand Total | 10,00,03,418.00 |



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ నియోజకవర్గ పరిధిలోని అగ్రహారం డిగ్రీ కళాశాలలో బాలికల హాస్టల్ నిర్మాణానికి 10 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ఎడ్యుకేషన్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా గతంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల విద్యార్థినిలు, కళాశాలలో బాలికల హాస్టల్ వసతి సరిగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, ప్రత్యేకంగా బాలికలకు హాస్టల్ నిర్మాణం చేయవలసిందిగా కోరుతూ వినతిపత్రం అందజేయగా వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి బాలికల హాస్టల్ నిర్మాణం చేపట్టవలసిందిగా కోరగా ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి హాస్టల్ నిర్మాణం కోసం పది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగింది. కాగా బాలికల హాస్టల్ నిర్మాణం కోసం కృషిచేసిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అగ్రహారం డిగ్రీ కళాశాల విద్యార్థినిలు తమ కృతజ్ఞతలను తెలియజేశారు.

## చిన్న ఓదాల లో ఉచిత మెగా వైద్య సేవలు

మంథని మండలంలోని చిన్న ఓదాల గ్రామంలో బుధవారం మంథని పటేల్ ఐ కేర్ సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా మెడికవర్ హాస్పిటల్,కరీంనగర్ సౌజన్యంతో గుండె సంబందిత ఈ సీ జీ, బి పి, మధుమేహ పరీక్షలు, బ్లడ్ షుగర్ , బరువు పరీక్షలను నిర్వహించారు. శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అఫ్తాల్మిక్ ఆఫీసర్ బుద్ధార్తి సతీష్ కుమార్ సహకారంతో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి భారీ స్పందన లభించింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎడ్ల పద్మ బాపు మాట్లాడుతూ వేసవి కాలంలో 41 డిగ్రీల ఎండలో మా గ్రామలో ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనియమన్నారు. వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుదుడుల రంజిత్ పటేల్ ,కొండ సురేశ్, వేముల మహేష్, బుద్ధార్తి సంపత్, దాసరిశ్రీను. .డా.చరణ్. , డా.పి.అనీష్ కార్డియాలజీ , మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్ ,కో ఆర్డినేటర్ శ్రీకాంత్ మార్కెటింగ్ ఎక్సిక్యూటివ్ శ్రీనివాస్. మెడికల్ టెక్నిషియన్ బృందం పాల్గొన్నారు.

# శాతరాజు పల్లి, అనుపురం అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షం పక్వాడ ఉత్సవాలు.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్, రూరల్ మండలాల లోని శాతరాజు పల్లి, అనుపురంఅంగన్వాడి కేంద్రలలో ఐ సి డి ఎస్, సిడిపిఓ సౌందర్య మరియు సూపర్వైజర్ నిర్మల ఆదేశాల మేరకు శాతరాజు పల్లి, అనుపురం అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్ష ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు. మరియు చిన్న పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. పోషకాలు మరియు తక్కువ బరువుతో ఎక్కువ బలాన్ని ఇచ్చే ఆహార పదార్థాల గురించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే పిల్లల ఎదుగుదల తక్కువ ఉన్న వాళ్లకు బరువులు, కొలతలు నిర్వహించారు. పోషణ విలువ పదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని పిల్లలతో పాటు గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాలని అంగన్వాడీ టీచర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జి. అరుణ, ఎం.లక్ష్మీ నరసమ్మ, విమల, ఉజ్వల తదితర టీచర్లు, ఆశ వర్కర్లు వజ్ర వసంత, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ఆయాలు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన చెందవద్దు.
## వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం.
## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, కోనరావుపేట,( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ఎగ్లాస్పూర్, కోనరావుపేట, నిమ్మపల్లి గ్రామాలలో సోమవారం కురిసిన అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం రోజున పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, వడగళ్ల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వపరంగా కచ్చితంగా ఆదుకుంటామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల పంట నష్టపోయిన రైతులు పాల్గొన్నారు.

# వేములవాడ గడ్డ, గులాబీ జెండాకు అడ్డా.

## ప్రజల ఆకాంక్ష మేరకు రానున్న రోజుల్లో చల్మెడ ను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాం.
## అగ్రహారం జోడు ఆంజనేయ స్వామి ఆలయంలో చల్మెడ జన్మదిన వేడుకలు.
## జన్మదిన వేడుకల్లో మాజీ జడ్పిటిసి మేకల రవి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రానున్న రోజులలో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, అలాగే వేములవాడ నియోజకవర్గం నుండి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా రానున్న శాసనసభ ఎన్నికలలో చల్మెడ లక్ష్మీనరసింహారావు గెలుపు తథ్యమని, వేములవాడ అర్బన్ మాజీ జెడ్పిటిసి బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రవి అన్నారు. వేములవాడ అర్బన్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేములవాడ నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం జోడు ఆంజనేయ స్వామి ఆలయంలో అర్చన, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయం ముందు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో, అలాగే జోడు ఆంజనేయ స్వామి ఆశీస్సులతో చల్మెడ ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని పార్టీ శ్రేణులు వేడుకున్నా రు. ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.సి.రావు, మరియు ముఖ్య కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజధాని ప్రాంతంలో మంత్రి నారాయణ పర్యటన

అమరావతి గుంటూరు రేంజ్ ఐజీ త్రిపాఠి తో కలిసి మంత్రి నారాయణ ప్రధాని నరేంద్ర మోడీ సభకు వచ్చే రోడ్లను పరిశీలించారు. సభా వేదిక వద్దకు చేరుకునే రోడ్లు,పార్కింగ్ ప్రాంతాలు పరిశీలించారు.మంత్రి మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో 64 వేల కోట్ల విలువైన టెండర్లు పిలిచాం. వచ్చే నెల 2 న రాజధాని పనులు ప్రధాని చేతుల మీదుగా రీ లాంచ్ జరుగుతుంది. వచ్చే నెల 2 న ప్రధాని సాయంత్రం 4 నుంచి 5 గంటలవరకు బహిరంగ సభలో పాల్గొంటారని అన్నారు. 5 లక్షల మంది ప్రజలు బహిరంగ సభకు హాజరవుతారని అంచనా. రాజధాని లో కొన్ని రోడ్ల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. పోలీసు శాఖ సమన్వయం తో సీఆర్డీఏ సిబ్బంది తో కలిసి రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తున్నాం.

మొత్తం 11 పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేస్తున్నాం. మంగళగిరి,తాడికొండ, హరిశ్చంద్రపురం, ప్రకాశం బ్యారేజి,వెస్ట్ బైపాస్ మీదుగా సభకు చేరుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రధాని హెలిప్యాడ్ నుంచి సెక్యూరిటి సూచనల ప్రకారం కిలోమీటర్ మేర రోడ్ షో ఉంటుందని అన్నారు.

## సబ్ స్టేషన్ స్థల పరిశీలన చేస్తున్న అధికారులను అడ్డుకున్న రుద్రవరం గ్రామస్తులు.
## నష్టపరిహారం చెల్లించాకే సబ్ స్టేషన్ కు కేటాయించిన స్థలంలోని షెడ్ తొలగించాలని గ్రామస్తుల డిమాండ్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ అర్బన్ మండలం సంకపల్లి గ్రామ శివారు రుద్రవరం ఆర్ అండ్ ఆర్ కాలనీలో సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థలం కేటాయించారు. అయితే బుధవారం సంబంధిత అధికారులు స్థల పరిశీలన చేసి ఆ స్థలంలో సర్వేనెంబర్ 383,384 లో ఉన్న నాంపల్లి రాజయ్యకు చెందిన షెడ్ ను తొలగించేందుకు యత్నించారు. విషయం తెలుసుకున్న రాజయ్య కుటుంబ సభ్యులు షెడ్డు కూల్చివేతను అడ్డుకున్నారు. తమకు షడ్ కు సంబంధించి ఎలాంటి నష్టపరిహారం అందలేదని నష్ట పరిహారం చెల్లించిన తర్వాత షెడ్ ను తొలగించాలని కోరారు. సుమారు 15 లక్షల వరకు నష్టపోతున్నమని, నష్టపరిహారం చెల్లించకుంటే మాకు చావే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు.

## భూ భారతి పై హనుమాజీపేటలో అవగాహన సదస్సు.
## హాజరైన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించాలని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.

భూభారతి చట్టంపై అవగాహన సదస్సును వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేటలో బుధవారం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ హాజరయ్యారు.

ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సరియైన ప్రణాళికతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది అని తెలిపారు. భూ సమస్యలతో బాధపడే వారంతా చట్టాన్ని సద్వినియోగం చేసుకొని హక్కులు పొందాలని పిలుపునిచ్చారు. న్యాయ సహాయం అందజేస్తామని వివరించారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో 20వేల కోట్ల పైచిలుకు రూపాయలతో రెండు లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని వివరించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,500 రూపాయలకె వంట గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం లాంటి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రజా ప్రతినిధులు పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. హనుమాజీపేట గ్రామంలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు.

హనుమాజీపేట బ్రిడ్జి నిర్మాణ సమయంలో ఇబ్బందులు ఎదురైతే తాను, జిల్లా కలెక్టర్ వచ్చి సమస్య పరిష్కారం చేయడం జరిగిందని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడలేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

రైతులు పండించిన సన్నపు వడ్లకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. తద్వారా రైతులకు ఒక భరోసా కలుగుతుందని విప్ వివరించారు. మన వేములవాడ నియోజకవర్గని రాజకీయాలకతీతంగా అభివృద్ధి పదంలో తీసుకెళ్తానని స్పష్టం చేశారు.

అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు - భూభారతి ని రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది అని తెలిపారు. రెండు చట్టాల మధ్య తేడాలను ఆయన వివరించారు.

హక్కుల రికార్డులను తప్పుల సవరణకు అవకాశం ఉందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, మ్యాపు జియో ట్యాగింగ్ తో పాస్ బుక్కులు జారీ చేస్తారని వివరించారు. పెండింగ్ సాదా బైనమా దరఖాస్తులు పరిష్కారం లభిస్తుందని వెల్లడించారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యూటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేస్తారని, భూమి హక్కులు ఎలా సంక్రమించిన మ్యూటేషన్ చేసి రికార్డులను నమోదు చేస్తారని వివరించారు. పాస్ పుస్తకాలలో భూమి పటం ఉంటుందని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ అనంతరం భూదార్ కార్డుల జారీ చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రొండి రాజు, వేములవాడ అర్బన్, రూరల్ తాసిల్దార్లు, విజయ్ ప్రకాష్ రావు, ఆబు బాకర్, వ్యవసాయ అధికారి సాయికిరణ్, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా చల్మెడ జన్మదిన వేడుకలు.
## రాజన్నకు కోడే మొక్కులు, ప్రత్యేక పూజలు, ఆలయం ముందు కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్న బిఆర్ఎస్ శ్రేణులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బుధవారం రోజున వేములవాడ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణంలో పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా రాజన్న ఆలయంలో స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గర్భగుడిలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి చల్మెడ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ రాజరాజేశ్వర స్వామిని వేడుకున్నా రు. అనంతరం రాజన్న ఆలయం ముందు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, పొలాస నరేందర్, మాజీ వేములవాడ మున్సిపల్ కౌన్సిలర్లు నరాల శేఖర్, సిరిగిరి చందు, మారం కుమార్, గోలి మహేష్, కుమ్మరి శ్రీనివాస్, జోగిని శంకర్, నాయకులు నీలం శేఖర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ముద్రకోల వెంకటేశం, కమలాకర్ రెడ్డి, అంజాద్ పాషా, గుడిసె సదానందం, మాడిశెట్టి కృపాల్, చేపూరి రవి, పైడా శ్రీనివాస్, పోతు అనిల్ కుమార్, వెంకట్ రెడ్డి, రవిచంద్ర గౌడ్, సయ్యద్ బాబా, రఫిక్, దేవరాజు, బత్తుల మహేందర్, సంతోష్, పార్వతి మహేష్, సాయి, ప్రమోద్, సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు.



Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com